News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :200 | ఖమ్మం | ఆదివారం, ఆగస్టు 31, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## నేడు అసెంబ్లీలో కాళేశ్వరం'..
# హెూరాహెూరీ చర్చ
### జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికను సభలో పెట్టనున్న ప్రభుత్వం
### సోమవారం మండలిలో..



కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను ఆదివారం శాసనసభలో ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ఉదయం 9 గంటలకు అసెంబ్లీ ప్రారంభం కాగానే.. కమిషన్ నివేదిక సమగ్ర ప్రతిని ప్రభుత్వం సభ ముందు ఉంచనుంది. దీనిపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడతారు. అనంతరం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లపై 50% ఉన్న సీలింగ్‌ను ఎత్తివేస్తూ సవరణ బిల్లును ప్రభుత్వం సభలో ప్రవేశపెడుతుంది. తద్వారా బీసీలకు 42% రిజర్వేషన్ల అమలుకు మార్గం సుగమమవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ బిల్లు ఆమోదం అనంతరం కాళేశ్వరంపై చర్చ జరుగుతుంది. ఘోష్ కమిషన్ నివేదికపై రోజంతా హెూరాహెూరీ చర్చ సాగే అవకాశముంది. అనంతరం సభకు కొద్దిరోజుల విరామం ప్రకటించే అవకాశాలున్నాయి.

వివరాలు 2లో..



# తెలంగాణలో రిజర్వేషన్ కోటా పరిమితి ఎత్తివేత

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, గవర్నర్ కోటా ఎమ్మెల్సీలపై తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు
- రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం
- రిజర్వేషన్లపై గత ప్రభుత్వం విధించిన పరిమితిని ఎత్తివేస్తూ జీవో జారీ చేయాలని నిర్ణయం
- కోదండరామ్, అజారుద్దీన్‌లను ఎమ్మెల్సీలుగా ఎంపిక చేయాలని కేబినెట్ నిర్ణయం

- గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజహరుద్దీన్
- వరద నష్టంపై సమగ్ర అంచనాలతో నివేదికకు ఆదేశాలు
- గోశాల విధానానికి ఆమోదం
- మంత్రిమండలి నిర్ణయాలు

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై తెలంగాణ మంత్రి వర్గం కీలక నిర్ణయం తీసుకుంది. పంచాయతీల్లో రిజర్వేషన్‌పై గత ప్రభు త్వం విధించిన పరిమితిని ఎత్తివేస్తూ జీవో జారీ చేయాలని నిర్ణయించింది. దీని ఆధారంగా ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ మంత్రివర్గం సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అజారుద్దీన్‌లను ఎంపిక చేయాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయించింది. గతంలో అమీర్ ఖాన్‌కు అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఈసారి ఆయన స్థానంలో అజారుద్దీన్‌కు అవకాశం ఇచ్చింది. ఈ మేరకు కోదండరామ్, అజారుద్దీన్‌ల పేర్లను సిఫార్సు చేస్తూ గవర్నర్‌కు పంపించింది. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లపై ఉన్న 50% పరిమితిని ఎత్తివేసి, బీసీలకు 42% రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వ ఉత్తర్వులు(జీవో) ఇవ్వాలని మంత్రిమండలి నిర్ణయించింది. శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన శాసనసభ కమిటీ హాలులో మంత్రిమండలి సమావేశం జరిగింది. ఇప్పటికే రిజర్వేషన్లపై పరిమితి ఎత్తివేతకు ఆర్డినెన్స్ జారీ అయినందున దాని స్థానంలో శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టాలని నిర్ణయం తీసుకున్నారు.

వివరాలు 2లో..

## నాకు అంకెలంటే భయం.. రికార్డులేవీ గుర్తుండవుం
### 'వరల్డ్‌బుక్ ఆఫ్ రికార్డ్స్' సత్కార వేడుకలో బాలకృష్ణ



"నా తల్లిదండ్రుల తర్వాత నా అభిమానులు, సినీ దర్శక నిర్మాతలే నాకెంతో స్ఫూర్తినిచ్చార"న్నారు కథానాయకుడు నందమూరి బాలకృష్ణ. ఆయన భారతీయ చిత్రసీమలో 50ఏళ్లుగా హీరోగా ప్రయాణాన్ని కొనసాగిస్తున్న నేపథ్యంలో లండన్‌కు చెందిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ (డబ్లు.బి.ఆర్) గోల్డ్ ఎడిషన్‌లో చోటు దక్కించుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘనతను పురస్కరించుకుని బాలకృష్ణకు శనివారం రాత్రి హైదరాబాద్‌లో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ. ఈ వేడుకకు కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, ఏపీ మంత్రి నారా లోకేశ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

వివరాలు 2లో..

## అసెంబ్లీకి రాను...
### కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



- వరద బాధితులకు అండగా ఉండేందుకే ఈ నిర్ణయమన్న కోమటిరెడ్డి
- వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తానని వెల్లడి
- కొంత కాలంగా ప్రభుత్వంపై అసంతృప్తితో ఉన్న కోమటిరెడ్డి

:తెలంగాణ అధికార కాంగ్రెస్ పార్టీలో అసమ్మతి సెగలు రాజుకుంటు న్నాయి. ఆ పార్టీకి చెందిన సీనియర్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి, తాను అసెంబ్లీ సమావేశా లకు హాజరుకాబోనని సంచ లన ప్రకటన చేశారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా,

వివరాలు 2లో..

## జూబ్లీహిల్స్ ను ప్రధాని మోదీకి బహుమతిగా ఇద్దాం



- రేవంత్ రెడ్డి ఓట్ల చోరీకి పాల్పడుతున్నారన్న రాంచందర్ రావు
- జూబ్లీహిల్స్ లో మజ్లిస్ మద్దతుతో గెలిచేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపణ
- జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు బుద్ధి చెప్పాలని పిలుపు

వివరాలు 2లో..

## నా హత్యకు కుట్ర.. ఆ వీడియో చూసి షాకయ్యా

- తన హత్యకు కుట్ర పన్నిన వీడియోపై స్పందించిన ఎమ్మెల్యే కోటంరెడ్డి
- కొందరు రౌడీషీటర్లు తనను చంపేందుకు పథకం వేశారని వెల్లడి
- బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేసిన శ్రీధర్ రెడ్డి

వివరాలు 2లో..




## కోటంరెడ్డి హత్య కుట్ర ఓ పెద్ద నాటకం.. వీడియోలో ఉన్నది వాళ్ల మనుషులే

- రౌడీషీటర్ కు పెరోల్ ఇప్పించే విషయంలో కోటంరెడ్డి అడ్డంగా బుక్కయ్యారన్న కాకాణి
- పెరోల్ వివాదం నుంచి దృష్టి మళ్లించేందుకే ఈ డ్రామా అని విమర్శ
- దమ్ముంటే హత్య కుట్రపై సీబీఐ విచారణ జరిపించాలని సవాల్

వివరాలు 2లో..



## అసెంబ్లీకి రాకపోతే తప్పు ఒప్పుకున్నట్టే కేసీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి ఫైర్



- కాళేశ్వరం నివేదికపై చర్చకు కేసీఆర్ రావాలన్న మంత్రి కోమటిరెడ్డి
- సభకు హాజరుకాకపోతే తప్పును అంగీకరించినట్లేనని వ్యాఖ్య
- అసెంబ్లీలో కాళేశ్వరంపై చర్చ జరగనున్నట్లు వెల్లడి

వివరాలు 2లో..

## ప్రధాని మోదీ పర్యటనపై చైనా మీడియా ఫోకస్

- ఏడేళ్ల విరామం తర్వాత చైనా పర్యటనకు వెళ్లిన ప్రధాని నరేంద్ర మోదీ
- అమెరికా సుంకాలపై మోదీ దృఢ వైఖరికి చైనా నెటిజన్ల నుంచి ప్రశంసలు
- భారత్-చైనా సంబంధాలు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేసిన చైనా మీడియా
- విక్టరీ డేకు మోదీ గైర్హాజరు కావడంపై కొన్ని వర్గాల నుంచి అనుమానాలు
- తియాంజిన్‌లో జరగనున్న ఎస్‌సీవో సదస్సులో పాల్గొననున్న ప్రధాని
- జిన్‌పింగ్, పుతిన్ సహా పలువురు నేతలతో మోదీ సమావేశమయ్యే అవకాశం




ఏడేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చైనాలో అడుగుపెట్టారు. షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు చైనాకు వెళ్లిన

వివరాలు 2లో..

### అందరికీ ఏజ్ పెరిగితే బాలయ్యకు క్రేజ్ పెరుగుతోంది...
## ఏ రంగంలోనైనా నెంబర్ వన్!

- హీరోగా 50 ఏళ్లు పూర్తి
- వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం పొందిన నందమూరి బాలకృష్ణ
- హైదరాబాద్‌లో ఘనంగా కార్యక్రమం
- చరిత్ర సృష్టించడం బాలయ్యకే సాధ్యమన్న మంత్రి నారా లోకేష్
- సినిమా, రాజకీయాలు, ఓటీటీలో ఆయనే నంబర్ వన్ అని ప్రశంస
- పాల్గొన్న కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, సినీనటి జయసుధ, ఇతర ప్రముఖులు

వివరాలు 2లో..




చరిత్ర సృష్టించాలన్నా, చరిత్ర తిరగరాయాలన్నా హీరో నందమూరి బాలకృష్ణ వలనే సాధ్యమవుతుందని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఇటీవల వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించిన బాలకృష్ణకు హైదరాబాద్ లోని ఒక హెూటల్ లో పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, బాలయ్యను వేనోళ్ల కొనియాడారు.ద"50 ఇయర్స్ ఇండస్ట్రీ. సినిమా, సేవా కార్యక్రమాలు, టెలివిజన్ షోస్, పాలిటిక్స్ ఎందులోనైనా బాలయ్య నంబర్ 1. విశ్వవిఖ్యాత స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు గారి తరువాత రాజకీయాల్లో హ్యాట్రిక్ సాధించిన ఒకే ఒక్క మాస్ మహారాజ్ బాలయ్య. హీరోలకి ఫ్యాన్స్ ఉంటారు కానీ మాస్ మహారాజ్ కు

# నేడు అసెంబ్లీలో కాళేశ్వరం'.. హోరాహోరీ చర్చ

- మొదటి పేజీ తరువాయి

**బీఏసీ నుంచి భారత రాష్ట్ర సమితి వాకౌట్**

శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ అధ్యక్షతన శాసనసభ భవనంలోని స్పీకర్ ఛాంబర్‌లో శనివారం అసెంబ్లీ బిజినెస్ అడ్వైజరీ కమిటీ(బీఏసీ) సమావేశం జరిగింది. ఇందులో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, విప్ బీర్ల అయిలయ్య, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, భాజపా శాసన సభాపక్ష నేత ఎ.మహేశ్వర్‌రెడ్డి, అసెంబ్లీ కార్యదర్శి నరసింహాచార్యులు పాల్గొన్నారు. యూరియా కొరత, వరద బీభత్సం, విష జ్వరాలు, గురుకుల విద్యార్థుల మరణాలు సహా ఇతర ప్రజా సమస్యలను తొలుత అసెంబ్లీలో చర్చించాలని భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు కోరారు. దీనిపై ప్రభుత్వం అంగీకరించకపోవడంతో వారు బీఏసీ నుంచి వాకౌట్ చేశారు. సభను ఆదివారంతో ముగించాలని సూత్రప్రాయంగా నిర్ణయించారు. అవసరమైతే సోమవారం సభను నిర్వహించాలా? వద్దా? అనేది ఆదివారం నిర్ణయిస్తామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.

బీఏసీ సమావేశం అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ... "సభ ఎన్ని రోజులు జరపాలన్న అంశంపై ఆదివారం నిర్ణయం తీసుకుంటాం. భారత రాష్ట్ర సమితికి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చేందుకు అనుమతి ఇవ్వాలా? లేదా? అన్నది స్పీకర్ నిర్ణయిస్తారు. రాష్ట్రంలో వరద పరిస్థితులు, గణేశ్ నిమజ్జనం తదితర కార్యక్రమాలు ఉన్నందున... స్వల్ప విరామం అనంతరం తిరిగి శాసనసభ సమావేశాలు నిర్వహిస్తాం. అన్ని అంశాలపై సమగ్రంగా చర్చిస్తాం" అని తెలిపారు. శాసనమండలిలోనూ ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన బీఏసీ సమావేశంలో భట్టి, శ్రీధర్‌బాబు, వైస్‌ఛైర్మన్ బండా ప్రకాశ్, చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, మండలి ప్రతిపక్షనేత మధుసూదనాచారి, సీపీఐ ఎమ్మెల్సీ సత్యం పాల్గొన్నారు. సోమవారం మండలిలో స్థానిక సంస్థల రిజర్వేషన్ల బిల్లుపై చర్చించి.. కొద్దిరోజులు వాయిదా వేయాలని నిర్ణయించారు.

**ఘోష్ సిఫార్సుల అమలుపై నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం!**

మంత్రివర్గ సమావేశం ముగిసి అధికారులు వెళ్లిపోయిన తర్వాత కాళేశ్వరం నివేదికను శాసనసభలో ప్రవేశపెట్టడం గురించి మంత్రులతో సీఎం చర్చించినట్లు తెలిసింది. సభలో చర్చ తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమాధానం ఇవ్వడంతోపాటు కమిషన్ నివేదికపై తీసుకొనే చర్యలను వెల్లడించే అవకాశముంది. మేడిగడ్డ బ్యారేజీ కుంగడం, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సీపేజీ నేపథ్యంలో విచారణ జరిపిన జస్టిస్ ఘోష్.. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, ఈటలతోపాటు పలువురు ఐఏఎస్‌లు, ఇంజినీర్లను తప్పుపట్టిన విషయం తెలిసిందే.

సభలో జరిగే చర్చలో మంత్రులు, ఎమ్మెల్యేలు, భారత రాష్ట్ర సమితి, భాజపా, ఎంఐఎం, సీపీఐ సభ్యులు పాల్గొంటారు. కమిషన్ నివేదికను భారత రాష్ట్ర సమితి గట్టిగా వ్యతిరేకించే అవకాశం ఉంది. దీనిపై హరీశ్‌రావు గతంలోనే పీపీటీ ద్వారా వివరించగా, ఇప్పుడు శాసనసభకు కేసీఆర్ హాజరు కాకపోతే కేటీఆర్, హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి తదితరులు మాట్లాడే అవకాశం ఉంది. మంత్రుల్లో పొంగులేటి, సీతక్క, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం తదితరులు మాట్లాడనున్నట్లు తెలిసింది. జలసౌధలో సమాలోచనలు మంత్రి ఉత్తమ్ శనివారం రాత్రి జలసౌధలో కీలక సమావేశం నిర్వహించారు.

# అందరికీ ఏజ్ పెరిగితే బాలయ్యకు క్రేజ్ పెరుగుతోంది...

- మొదటి పేజీ తరువాయి

డై హార్డ్ ఫ్యాన్స్ ఉంటారు. 1974లో తాతమ్మ కలతో మొదలైన సినీ ప్రయాణం అఖండ 2 వరకూ వచ్చింది. అందరికీ ఏజ్ పెరుగుతుంది కానీ బాలయ్య కు క్రేజ్ పెరుగుతుంది. ఇప్పటికి 109 సినిమాల్లో హీరోగా చేశారు. 100 రోజులు కాదు 1000 రోజులు ఆడిన సినిమాలు ఉన్నాయి.

**ఏదైనా బాలయ్యకే సాధ్యం**

ఎవరైనా ఒక జానర్ లో సక్సెస్ అవుతారు. కానీ అన్ని జానర్స్ లో సినిమాలు తీసి ముద్ర వేసిన కథానాయకుడు బాలయ్య. పౌరాణికం, జానపదం, చారిత్రకం, ఆధ్యాత్మికం, సోషియో ఫాంటసీ, బయోపిక్, సైన్స్ ఫిక్షన్.. ఇలా పాత్ర ఏదైనా బాలయ్య కే సాధ్యం. గౌతమీ పుత్రశాతకర్ణి అని మీసం మెలేసినా ....అఖండ అని గర్జించినా బాలయ్యకే చెల్లింది. రాముడు, కృష్ణుడులో మనకు తెలిసిన రూపం నందమూరి తారక రామారావు గారిది. మళ్లీ అంతటి చూడచక్కని రూపం, నట విశ్వరూపం బాలయ్య బాబుదే. శ్రీరామరాజ్యం చిత్రంతో మళ్లీ మనందరికీ మరోసారి ఎన్టీఆర్‌ని గుర్తుకుతెచ్చారు.

**ఓటీటీ లోనూ బాలయ్యే మేటి**

బాలయ్య నిర్మాతల హీరో, దర్శకుల హీరో, అభిమానుల హీరో. తన సినిమానే కాదు... సినిమా పరిశ్రమ కూడా బాగుండాలి అని భావించే నిజమైన హీరో. ఇప్పుడు ఓటీటీ వంతు వచ్చింది. బాలయ్య అక్కడా దుమ్ము రేపుతున్నారు. బాలయ్య షో చేస్తే రేటింగ్స్ రాకెట్లా దూసుకెళుతున్నాయి. ప్రేక్షకులకు అద్వితీయ వినోదాన్ని అందించారు. బాలయ్య అడుగు పెడితే ఎక్కడైనా అన్ స్టాపబుల్ అని ఆయన చేసిన రియాలిటీ షోనే నిదర్శనం. అన్ స్టాపబుల్ తో బాలయ్య ఓటీటీలో కూడా సత్తా చాటారు. మూడు నంది అవార్డులు, సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డులు వచ్చాయి.

**బాలయ్య భోళా శంకరుడు**

బాలయ్య అంటే భోళా శంకరుడు. స్వచ్ఛమైన మనసు బాలయ్యది. ఉన్నది ఉన్నట్లు మాట్లాడుతాడు. దాపరికం లేదు... ముందొకమాట వెనుక ఒకమాట ఉండదు. అదీ బాలయ్య స్టైల్! ప్రజలకు కష్టం వచ్చినప్పుడు సాయంలో ముందుంటారు. 2009 కృష్ణా వరదల్లో ముందుకు వచ్చి సాయం చేశారు. కరోనా సమయంలో ధైర్యంగా అఖండ సినిమా పూర్తి చేసి ఇండస్ట్రీలో ధైర్యాన్ని నింపారు. ఆ సమయంలో ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలకు రూ.50 లక్షల చొప్పున సాయం చేశారు. మరో రూ.25 లక్షలు కరోనా విపత్తు సహాయం కోసం ఇచ్చారు..." అని లోకేశ్ వివరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, సినీనటి జయసుధ, పలువురు సినీ, రాజకీయ రంగ ప్రముఖులు, బాలకృష్ణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నా హత్యకు కుట్ర.. ఆ వీడియో చూసి షాకయ్యా

తనను హత్య చేసేందుకు కుట్ర పన్నినట్లుగా ఉన్న ఓ వీడియో బయటకు రావడంపై నెల్లూరు రూరల్ టీడీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఇలాంటి బెదిరింపులకు తాను భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ కుట్ర వీడియోపై మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన, పలు సంచలన ఆరోపణలు చేశారు. నిన్న సాయంత్రం ఓ న్యూస్ ఛానల్‌లో ప్రసారమైన వీడియో చూసి తాను మొదట షాక్‌కు గురయ్యానని కోటంరెడ్డి తెలిపారు. ప్రశాంతంగా ఉండే నెల్లూరు జిల్లాలో కొందరు రౌడీషీటర్లు తన హత్య గురించి చర్చించుకోవడం విస్మయానికి గురిచేసిందన్నారు. "ఈ ఏడాది జులై 1న ఈ సంభాషణ జరిగినట్లు తెలిసింది. ఒకడు రూరల్ ఎమ్మెల్యేను లేపేస్తే డబ్బే డబ్బు అనడం, మరొకడు చంపేద్దాం అనడం ఆ వీడియోలో ఉంది" అని ఆయన వివరించారు. ఈ వీడియో గురించి జిల్లా ఎస్పీకి మూడు రోజుల ముందే సమాచారం ఉన్నప్పటికీ, తనకు కనీసం ముందు జాగ్రత్త చర్యలు తీసుకోమని కూడా సూచించలేదని కోటంరెడ్డి ఆరోపించారు. ఈ వ్యవహారంపై వైసీపీ మీడియా తప్పుడు ప్రచారం చేస్తోందని ఆయన మండిపడ్డారు. రాజకీయాల కోసం సొంత కుటుంబ సభ్యులను చంపుకొనే చరిత్ర తమది కాదని, ఆస్తుల కోసం ఆత్మీయులను ద్వేషించే సంస్కృతి తమకు లేదని పరోక్షంగా విమర్శలు గుప్పించారు. "నేను విద్యార్థి నాయకుడిగా ఉన్నప్పటి నుంచే రౌడీ మూకలను తరిమి కొట్టాను. 16 నెలల క్రితమే సీఎం జగన్‌ను ధిక్కరించాను. అప్పుడే నన్ను, నా కుటుంబాన్ని బెదిరించినా భయపడలేదు. ఇప్పుడు ఈ కుట్రలకు భయపడతానా?" అని ఆయన ప్రశ్నించారు. తన కోసం నడిచే ప్రజల కోసం కొండలనైనా ఢీకొంటానని, ఎవరికీ భయపడబోనని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తేల్చిచెప్పారు.

# నాకు అంకెలంటే భయం.. రికార్డులేవీ గుర్తుండవు

- మొదటి పేజీ తరువాయి

వీరి సమక్షంలో కథానాయకుడు బాలకృష్ణకు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సీఈవో సంతోశ్ శుక్లా.. మెడల్‌తో పాటు ప్రత్యేక జ్ఞాపిక, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సర్టిఫికెట్‌ను అందించి ఘనంగా సత్కరించారు.

**ఆయన ఎలాంటి పరిస్థితుల్లోనూ వెనకడుగు వేయరు:బండి సంజయ్**

ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. "బాలకృష్ణలోని భోళాతనం.. ముఖంలోని గంభీరత్వం.. నచ్చిందే చేసే గుణం.. నచ్చకుంటే చేసే రుద్రతాండవం.. అన్నింటినీ గమనిస్తుంటా. ఏదేమైనా సరే ముక్కుసూటిగానే ఉంటారు. ఆయనకు ఈ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం కల్పించడం సంతోషకరం. ఇది తెలుగు ప్రజలకు గర్వకారణం. నిజానికి ఆయన డాక్టర్ కావాల్సింది. కానీ, యాక్టర్ అయ్యారు. ఆయన జీవితంలో ఎన్ని ఎత్తుపల్లాలు చూసినా.. అవమానాలు ఎదుర్కొన్నా.. ఎక్కడా వెనకడుగు వేయలేదు. కొందరు ఎన్టీఆర్ చరిత్రను వక్రీకరించి.. అవాస్తవాల్ని చూపెడుతున్న తరుణంలో 'ఎన్టీఆర్ కథానాయకుడు', 'ఎన్టీఆర్ మహానాయకుడు' అనే సినిమాల్ని నిర్మించి వాస్తవ చరిత్రను చూపించారు. ఆయన త్వరలో ఏపీలోనూ బసవతారకం ఆస్పత్రి ప్రారంభించనుండటం సంతోషకరం. తెలుగు ప్రజలకు ఆవేశం, ఆక్రోశం, ఆనందం ఏదొచ్చినా జై బాలయ్య అంటే సరిపోతుంది" అన్నారు.

**అది బాలకృష్ణకే సాధ్యం: నారా లోకేశ్**

"ఒక చరిత్ర రాయాలన్నా.. దాన్ని తిరగ రాయాలన్నా అది కేవలం బాలకృష్ణకే సాధ్యమ"న్నారు ఏపీ మంత్రి నారా లోకేశ్. ఆయన అందరికీ బాలయ్య అయితే.. తన ఒక్కడికి మాత్రం ముద్దుల మామయ్య అని పేర్కొన్నారు. 50ఏళ్లు సినిమా రంగంలోనూ.. అలాగే రాజకీయ రంగంలోనూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న వ్యక్తి అని కొనియాడారు. మాస్ మహారాజ అనే పదాన్ని తిరగ రాసిన వ్యక్తి బాలయ్య అని.. ఆయనకు ఉన్నంత ఎనర్జీ తమ తరంలో ఎవరికీ లేదన్నారు. "పౌరాణిక, జానపద, సాంఘిక, చారిత్రక, సైన్స్ ఫిక్షన్, బయోపిక్, సోషియో ఫాంటసీ.. ఇలా ఏ జానర్ చేసినా దానికి పూర్తి న్యాయం చేస్తారు బాలయ్య. నా పాద యాత్రలో ఆయన సినిమా డైలాగులు చాలా వాడాను. బాలయ్య భోళా శంకరుడు. అందుకే చిత్ర పరిశ్రమ మొత్తం ఆయన్ని ప్రేమిస్తుంది. తనలోని మానవత్వానికి నిదర్శనం బసవతారకం ఆస్పత్రి. ఈ రోజు ఆయన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గోల్డ్ ఎడిషన్‌లో చోటు దక్కించుకోవడం తెలుగు జాతికి గర్వకారణం" అన్నారు లోకేశ్.

**అందరం గర్వించే సమయం: బాలకృష్ణ**

నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ.. "నాది చాలా పెద్ద కుటుంబం. నా అభిమానులు, రెండు తెలుగు రాష్ట్రాల కళాభిమానులు, ఇండస్ట్రీలోని తోటి నటీనటులు, దర్శక నిర్మాతలు, సాంకేతిక నిపుణులు, నా హిందూపూర్ నియోజకవర్గ ప్రజలు అందరూ ఈ కుటుంబంలో భాగమే. దీన్ని నాకు నాన్న వారసత్వంగా ఇచ్చారు. నాకు అంకెలంటే చాలా భయం. నేనెన్ని సినిమాలు చేశానన్నది తప్పితే.. వాటి రికార్డులు నాకేమీ గుర్తుండవు. నేనెప్పుడూ నాన్న స్ఫూర్తితో ఆయన దారిలోనే వెళ్తుంటా. ఆంధ్రప్రదేశ్‌లోనూ ఫిల్మ్ ఇండస్ట్రీని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. అక్కడ అద్భుతమైన లొకేషన్స్ ఉన్నాయి. ఉద్యోగ కల్పన చేయాల్సి ఉంది. కళకు భాషా, ప్రాంతీయ భేదం లేదు. ఇప్పుడు తెలుగు సినిమా ఆస్కార్ స్థాయికి వెళ్లింది. మన సత్తా ఏంటో సినిమా రంగం ద్వారా చూపించుకోగలుగుతున్నాం. మనమంతా గర్వించే సమయమిది" అన్నారు. ఈ సందర్భంగా తనకు అరుదైన గౌరవం అందించిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారికి ధన్యవాదాలు తెలిపారు బాలకృష్ణ.

# ప్రధాని మోదీ పర్యటనపై చైనా మీడియా ఫోకస్

- మొదటి పేజీ తరువాయి

ఆయన పర్యటనపై డ్రాగన్ దేశంలో ఆసక్తికర చర్చ జరుగుతోంది. అక్కడి మీడియా, సోషల్ మీడియా వినియోగదారులు ఈ పర్యటనను విభిన్న కోణాల్లో విశ్లేషిస్తున్నారు. ముఖ్యంగా అమెరికా విధించిన భారీ సుంకాల విషయంలో ప్రధాని మోదీ ప్రదర్శించిన దృఢ వైఖరిపై చైనా నెటిజన్ల నుంచి అనూహ్యంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

**సోషల్ మీడియాలో మోదీపై ప్రశంసలు**

ప్రధాని మోదీ చైనా పర్యటన నేపథ్యంలో అక్కడి సోషల్ మీడియా వేదికలైన వీబో, డౌయిన్‌లలో పోస్టులు వెల్లువెత్తాయి. "ఏడేళ్ల తర్వాత భారత ప్రధాని చైనాకు రావడం ఇరు దేశాల సంబంధాలలో ఒక కీలక మలుపును సూచిస్తోంది," అని వీబోలో ఒక వినియోగదారుడు పేర్కొన్నారు. అదేవిధంగా, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన 50 శాతం సుంకాలను అంగీకరించేందుకు మోదీ నిరాకరించారని, ఈ విషయంలో రాజీ పడకుండా నాలుగుసార్లు ట్రంప్ నుంచి వచ్చిన ఫోన్ కాల్స్‌ను తిరస్కరించారని, ఇది అమెరికాను గందరగోళానికి గురిచేసిందని మరొక నెటిజన్ డౌయిన్‌లో వ్యాఖ్యానించారు. మోదీ తీసుకున్న ఈ కఠిన వైఖరిని చాలామంది చైనీయులు స్వాగతిస్తూ కామెంట్లు పెడుతున్నారు.

**మీడియా సానుకూల కథనాలు,.. కొన్ని అనుమానాలు కూడా!**

మరోవైపు, చైనా అధికారిక మీడియా ఈ పర్యటనపై సానుకూల దృక్పథంతో కథనాలు ప్రచురించింది. "చైనా, భారత్ నాగరికతల పరంగా బలమైన భాగస్వాములుగా కొనసాగగలవు. ఎస్‌సీవో సదస్సు ఇరు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి ఒక చక్కటి అవకాశం" అని 'చైనా డెయిలీ' పత్రిక తన సంపాదకీయంలో అభిప్రాయపడింది. "రెండు దేశాలు దగ్గరవ్వడం అనేది ఒక ఉమ్మడి బాధ్యత" అని 'గ్లోబల్ టైమ్స్' పేర్కొంది.

అయితే, ఈ సానుకూల వాతావరణం మధ్య కొన్ని అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. రెండో ప్రపంచ యుద్ధంలో జపాన్ దురాక్రమణపై చైనా సాధించిన విజయానికి గుర్తుగా సెప్టెంబరు 3న 'విక్టరీ డే' వేడుకలను నిర్వహించనుంది. ఎస్‌సీవో సదస్సుకు హాజరయ్యే దేశాధినేతలందరూ ఈ వేడుకల్లో పాల్గొంటుండగా, ప్రధాని మోదీ మాత్రం దూరంగా ఉంటున్నారు. జపాన్‌తో ఉన్న స్నేహ సంబంధాల దృష్ట్యా భారత్ ఈ నిర్ణయం తీసుకుంది. దీనిపై కొందరు నెటిజన్లు స్పందిస్తూ, "ఈ చర్యను బట్టి చూస్తే, చైనాతో స్నేహం చేయడానికి భారత్‌కు నిజంగా మనసు ఉందా?" అని ప్రశ్నిస్తున్నారు. మోదీ జపాన్‌లో పర్యటించి, ఆ తర్వాత చైనాకు రావడం కూడా వారి అనుమానాలకు బలం చేకూరుస్తోంది.

**ఎస్‌సీవో సదస్సుపైనే అందరి దృష్టి**

ఆగస్టు 31, సెప్టెంబరు 1 తేదీల్లో తియాంజిన్ నగరంలో ఎస్‌సీవో సదస్సు జరగనుంది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ.. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌లతో పాటు ఇతర సభ్య దేశాల అధినేతలతో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించనున్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వం తీసుకురావడంలో భారత్, చైనా కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని మోదీ అంతకుముందు ఒక ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో, భిన్నాభిప్రాయాలు, అనుమానాల నడుమ సాగుతున్న మోదీ పర్యటన ఇరు దేశాల సంబంధాల్లో కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తుందో లేదో వేచి చూడాలని అంతర్జాతీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## తెలంగాణలో రిజర్వేషన్ కోటా పరిమితి ఎత్తివేత

- మొదటి పేజీ తరువాయి

దాని పర్యవసానాలపై మంత్రిమండలి చర్చించింది. రెండోసారి బిల్లును గవర్నర్ ఆమోదిస్తారా లేదా అనే చర్చ జరిగింది. ఆర్డినెన్స్ స్థానంలో బిల్లు ఆమోద ప్రక్రియ ఒకవైపు కొనసాగుతుందని, మరోవైపు సెప్టెంబరు 30లోపు ఎన్నికలు జరగాలని హైకోర్టు గడువు నిర్దేశించినందున దానికి అనుగుణంగా 42% బీసీ రిజర్వేషన్ల కోసం జీవో ఇవ్వాలనే అభిప్రాయం వ్యక్తమైంది. దీనికి మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఒకట్రెండు రోజుల్లో ఈ జీవో వెలువడే అవకాశముంది. భారీ వర్షాలతో నష్టపోయిన వారిని ఆదుకోవాలని, కేంద్రసాయం సైతం కోరాలని తీర్మానించింది. 3 గంటలపాటు జరిగిన భేటీలో స్థానికసంస్థల ఎన్నికల నిర్వహణ, ఇతర అంశాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకుంది. సమావేశ వివరాలను మంత్రులు పొంగులేటి, పొన్నం వెల్లడించారు. పొంగులేటి మాట్లాడుతూ... ఆదివారం శాసనసభలో రిజర్వేషన్ బిల్లులను ఆమోదిస్తామని తెలిపారు. "కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో వర్షాలతో పంట, ఆస్తి నష్టంతో పాటు రహదారులు పెద్దఎత్తున దెబ్బతిన్నాయి. పలువురు ప్రాణాలు కోల్పోయారు. వరద నష్టాన్ని అంచనా వేసి పూర్తి వివరాలతో రావాలని అధికారులకు చెప్పాం. నివేదిక వచ్చాక నష్ట అంచనాలపై సెప్టెంబరు 4న సీఎం అధ్యక్షతన ఉన్నతాధికారుల సమావేశం నిర్వహించి ప్రజలకు న్యాయం చేయాలని నిర్ణయించాం.

రాష్ట్రంలో గోశాలల నిర్వహణకు సంబంధించిన విధాన రూపకల్పన, ప్రత్యేక బోర్డు స్థాపనపై చర్చించాం. 2022-23లో రబీ ధాన్యం సేకరణకు టెండర్లు పిలిచారు. మిల్లర్లకు ఇచ్చిన ఏడు లక్షల టన్నుల ధాన్యం రికవరీ కాలేదు. వాటి చెల్లింపులు జరపకపోతే వారిపై పీడీ యాక్ట్ పెట్టడానికైనా ప్రభుత్వం వెనకాడదు.

గవర్నర్ కోటా ఎమ్మెల్సీల కింద కోదండరాం, అజహరుద్దీన్‌లను ఎంపిక చేయాలని మంత్రిమండలి నిర్ణయించింది. గతంలో సిఫార్సు చేసిన ఆమెర్ అలీఖాన్ స్థానంలో అజహర్‌కు అవకాశం ఇస్తున్నాం. మత్స్య సహకార సంఘాలకు పదవీ కాలం ముగిసినందున పర్సన్ ఇన్‌ఛార్జులను నియమిస్తున్నాం. భారీ వర్షాలు, వరదలు వస్తే ప్రాజెక్టులకు చేరే నీటి ప్రవాహాలను గుర్తించి అప్రమత్తం చేసేందుకు నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్ట్‌ను ఆమోదించాం. అవసరమైన యంత్రాలను కొనుగోలు చేస్తాం"అని మంత్రి తెలిపారు.

## అసెంబ్లీకి రాకపోతే తప్పు ఒప్పుకున్నట్టే కేసీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి ఫైర్

:బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై రేపటి నుంచి శాసనసభలో చర్చ జరగనుందని, ఈ చర్చకు కేసీఆర్ తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన డిమాండ్ చేశారు. కేసీఆర్ సభకు రాకపోతే కాళేశ్వరం విషయంలో జరిగిన తప్పును స్వయంగా అంగీకరించినట్లే అవుతుందని అన్నారు.కాళేశ్వరం అంశంలో తప్పు జరిగింది కాబట్టే కేసీఆర్ భయపడుతున్నారని కోమటిరెడ్డి ఎద్దేవా చేశారు. ఆ భయంతోనే ఆయన న్యాయస్థానాన్ని ఆశ్రయించారని ఆరోపించారు. "అసెంబ్లీకి రావాల్సిందే.. తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాల్సిందే" అని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్ సభకు వచ్చి చర్చలో పాల్గొని, ప్రభుత్వ ఆరోపణలకు జవాబివ్వాలని సవాల్ విసిరారు.మరోవైపు, తెలంగాణ శాసనసభ సమావేశాల్లో భాగంగా దివంగత జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి పట్ల సంతాప తీర్మానాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా, గోపీనాథ్ విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో చురుగ్గా ఉండేవారని ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. అదేవిధంగా, శాసనమండలిలో మాజీ ఎమ్మెల్సీలు రత్నాకర్, రంగారెడ్డి మృతి పట్ల సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టి నివాళులర్పించారు.

## అసెంబ్లీకి రాను...

- మొదటి పేజీ తరువాయి

గన్ పార్క్ వద్దకు తన మద్దతుదారులతో చేరుకున్న రాజగోపాల్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.అమరవీరుల స్థూపం తమకు గుడితో సమానమని, అక్కడికి రావడానికి ప్రత్యేక కారణాలు అవసరం లేదని అన్నారు. ఈ రోజు తర్వాత తాను మళ్లీ శాసనసభకు రాబోనని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో, ముఖ్యంగా కామారెడ్డి ప్రాంతంలో ప్రజలు వరదలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమయంలో వారికి అండగా నిలవడమే తన కర్తవ్యమని ఆయన పేర్కొన్నారు. తన అనుచరులతో కలిసి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి, బాధితులకు భరోసా కల్పిస్తానని తెలిపారు.అయితే, రాజగోపాల్ రెడ్డి నిర్ణయం వెనుక వేరే కారణాలు ఉన్నాయని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. తనకు మంత్రి పదవి దక్కలేదనే అసంతృప్తితో పాటు, తన నియోజకవర్గమైన మునుగోడుకు నిధులు కేటాయించడం లేదని ఆయన గత కొంతకాలంగా బహిరంగంగానే విమర్శలు చేస్తున్నారు. ఇటీవల రీజనల్ రింగ్ రోడ్డు రైతుల సమస్యపై కూడా ఆయన ప్రభుత్వానికి భిన్నమైన వైఖరి తీసుకున్నారు. ప్రతిపక్షంలో ఉన్నా, అధికార పక్షంలో ఉన్నా తాను ప్రజల పక్షానే ఉంటానని ఆయన చెబుతూ వస్తున్నారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై అసెంబ్లీలో ప్రత్యేకంగా చర్చిస్తున్న కీలక సమయంలో రాజగోపాల్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఆయన తాజా వ్యూహం ఏంటనే దానిపై రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది.

**జూబ్లీహిల్స్ ను ప్రధాని మోదీకి బహుమతిగా ఇద్దాం**

కాంగ్రెస్ పార్టీపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు సంచలన ఆరోపణలు చేశారు. రేవంత్ రెడ్డి ఓట్లు చోరీ చేస్తున్నారని, మజ్లిస్ పార్టీ మద్దతుతో రాబోయే జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో

గెలవాలని చూస్తున్నారని ఆయన విమర్శించారు. హైదరాబాద్ పార్లమెంట్ స్థానంలో ఎంఐఎం కూడా ఇదే తరహాలో ఓట్లను దొంగిలించి గెలుస్తోందని ఆయన ఆరోపించారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ప్రజలు గట్టిగా గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన బీఆర్ఎస్ పార్టీని కూడా లక్ష్యంగా చేసుకున్నారు. ఆ పార్టీ గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారి కుటుంబంలోనే ఆస్తుల కోసం కలహాలు ముదురుతున్నాయని ఎద్దేవా చేశారు. మరోవైపు, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తెలంగాణ అభివృద్ధి కోసం రేయింబవళ్లు శ్రమిస్తున్నారని ప్రశంసించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వ పథకాలకు తమ స్టిక్కర్లు వేసుకుని ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు.హైదరాబాద్‌ను బీజేపీకి కంచుకోటగా మార్చామని, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో 48 సీట్లు గెలవడమే దీనికి నిదర్శనమని రాంచందర్ రావు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కూడా పార్టీకి మంచి ఓటింగ్ శాతం వచ్చిందని, ప్రజలు బీజేపీనే ప్రత్యామ్నాయంగా చూస్తున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. రాబోయే జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీజేపీ అభ్యర్థిని గెలిపించి, ఆ విజయాన్ని ప్రధాని నరేంద్ర మోదీకి కానుకగా అందించాలని పార్టీ కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. హైదరాబాద్ నగరంలోని సమస్యలపై రాంచందర్ రావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "నగరంలో డ్రైనేజీలు పొంగిపొర్లుతు న్నాయి. మ్యాన్‌హోల్స్ తెరిచే ఉన్నాయి. వర్షాకాలం ప్రమాదాల గురించి ముందుగానే హెచ్చరించినా జీహెచ్ ఎంసీ అధికారులు స్పందించడం లేదు. వారి తీరు చెవిటి వాడి చెవిలో శంఖం ఊదిన ట్లుంది. ప్రభుత్వం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతోంది" అని ఆయన మండిపడ్డారు.

## కోటంరెడ్డి హత్య కుట్ర ఓ పెద్ద నాటకం.. వీడియోలో ఉన్నది వాళ్ల మనుషులే

టీడీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి హత్యకు కుట్ర జరుగుతోందంటూ ఓ వీడియో వైరల్ కావడంపై వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తీవ్రస్థాయిలో స్పందించారు. అదంతా కోటంరెడ్డి ఆడుతున్న పెద్ద నాటకమని, నాటకాలు ఆడటంలో ఆయనకు నంబర్ వన్ ర్యాంక్ ఇవ్వొచ్చని ఎద్దేవా చేశారు. ఒక రౌడీషీటర్‌కు పెరోల్ ఇప్పించే విషయంలో అడ్డంగా దొరికిపోయినందునే, ఆ అంశం నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఈ కొత్త డ్రామాకు తెరలేపారని ఆయన ఆరోపించారు.

రౌడీ గ్యాంగ్‌లను పెంచి పోషించిందే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కాదా? అని కాకాణి ప్రశ్నించారు. రౌడీషీటర్ శ్రీకాంత్‌కు పెరోల్ ఇచ్చే విషయంలో హోంమంత్రి వంగలపూడి అనిత ఎవరి ప్రలోభాలకు లొంగి సంతకం పెట్టారు? అని నిలదీశారు. ప్రస్తుతం వైరల్ అవుతున్న వీడియోలో ఉన్న వ్యక్తులంతా ఎమ్మెల్యే కోటంరెడ్డి, మరో టీడీపీ నేత రూప్‌కు సంబంధించిన మనుషులేనని ఆరోపించారు. ఈ వ్యవహారంలో వైసీపీ ప్రమేయం ఉందని టీడీపీ నేతలు సిగ్గుమాలిన విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో ఓ ప్రభుత్వ ఉద్యోగిని బెదిరించి, ఇలాంటి డ్రామాలే ఆడితే నాటి ముఖ్యమంత్రి జగన్ అరెస్ట్ చేయించారని కాకాణి గుర్తుచేశారు. తప్పులు చేసేది టీడీపీ నేతలైతే, కేసులు మాత్రం తమ పార్టీ నేతలపై పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే, రౌడీషీటర్ పెరోల్ వ్యవహారంపైనా, ఈ హత్య కుట్ర ఆరోపణలపైనా సీబీఐ విచారణకు ఆదేశించాలని సవాల్ విసిరారు.

## సౌండ్ బాక్స్ అందించిన, మాజీ సర్పంచ్ స్వర్ణలత భాగ్యరాజ్



**ఆగస్టు 30 (సీ కే న్యూస్) చేగుంట :**మెదక్ జిల్లా చేగుంట మండలం చందాయపేట గ్రామంలో శనివారం నాడు స్థానిక తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ గ్రామంలో ని ఎల్లమ్మ గడ్డ కాలనీ వాసులు అడగగానే వెంటనే మాట ఇచ్చిన ప్రకారం మారుతి అసోసియేషన్ చందాయిపేట కి గణపతి ఉత్సవాలకు గ్రామప్రజల ఆశీర్వాదంతో ని సుమారు 9500 రూపాయలు సెట్ హాంప్లివేర్ పుంగి సౌండ్ బాక్స్ మైక్ సెట్ ను బహుకరణ సభ్యులకు తలారి రమేష్. జింక స్వామి కి అందజేయడం చేయడం జరిగింది.

## గణేష్ మహారాజుకి ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహణ.



**సి కె న్యూస్ వలిగొండ మండలం, ప్రతినిధి బాలరాజు ఆగస్టు 29.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలోని గ్యాస్ ఆఫీస్ దగ్గర శ్రీ సిద్ధి వినాయక యూత్ సమక్షంలో గణేష్ మండపం దగ్గర నవరాత్రి ఉత్సవాల నాలుగవ రోజు సందర్భంగా మైసొల్ల నరసింహ మేస్త్రి కుటుంబ సభ్యులు కూతుర్లు అల్లుండ్లు మనవళ్లు మనవరాలు పాల్గొని గణేష్ మహారాజ్ కి ప్రత్యేక పూజలు నిర్వహించి మైసొల్ల మంగమ్మ జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినారు.

ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని నాయకులు బంధారపు లింగస్వామి గౌడ్ దంతూరి సత్తయ్య గౌడ్ సతీష్ రామ నర్సు రమేష్ తిరుపతయ్య వెంకటేశం. భక్తులు కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా గణపతి హెూమం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు.







**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 29.**వలిగొండ మండలం వర్కట్ పల్లి గ్రామంలో శ్రీ దాస వీరాంజనేయ స్వామి దేవాలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం 4వ రోజు దేవాలయంలో గరిక పూజ, గణపతి హెూమం, పూర్ణాహుతి, అన్నదాన కార్యక్రమం ఆలయ ధర్మకర్త శ్రీ బాణాల ప్రతిమ-సుదర్శన్ రెడ్డి మరియు గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ నేలపట్ల సత్తయ్య గౌడ్, మాజీ వార్డు మెంబర్లు కొప్పుల యాదిరెడ్డి, లోడే సుజాత లింగస్వామి గౌడ్, సోలు పురం జనార్దన్ రెడ్డి, నాగవెల్లి చిన్న సత్యనారాయణ, కంది నర్సిరెడ్డి, మైసయ్య, బాల్ రెడ్డి, నర్సిరెడ్డి, భాను, వెంకటేశం, శ్రీశైలం, రమేష్, నరేష్, బండి నరేష్, సందీప్ రెడ్డి, ఐలయ్య, చంద్రారెడ్డి, పాపిరెడ్డి, యాదగిరి తదితర భక్తులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన ఆరుగురు పోలీసు అధికారులను ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 30,**పోలీస్ శాఖలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తూ ఎనలేని సేవలందించి ఈ రోజు పదవీ విరమణ పొందిన ముగ్గురు ఎస్ఐలు, ఇద్దరు ఏఎస్సైలు ఒక హెడ్ కానిస్టేబుల్ ను శనివారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజా హేమచంద్రాపురం లోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు గల కాన్ఫరెన్స్ హాల్ నందు ఘనంగా సత్కరించారు. కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఖాజా మక్సుద్ అలీ ఖాన్, అశ్వాపురం స్టేషన్ నందు ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న కొత్తా నాగేశ్వరరావు, లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ నందు ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న మందపల్లి ప్రసాద్ రావు, జూలూరుపాడు పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ కుక్కమళ్ళ కోటేశ్వరరావు, ఇల్లందు పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న చిన్నధనపాల్ రవి, మరియు ములకలపల్లి పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు కన్నిడి వెంకటేశ్వర్లు పదవీ విరమణ పొందడం జరిగింది. పదవీ విరమణ పొందిన ఈ ఆరుగురు అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శాలువాలతో మరియు పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం పోలీస్ శాఖలో వీరి అనుభవాలను జిల్లా ఎస్పీతో పంచుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు తమ శేషజీవితాన్ని కుటుంబ సభ్యులతో కలసి ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. సుమారు 40 ఏళ్ల పైన పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలందించిన అధికారుల అనుభవాలను నూతనంగా పోలీస్ శాఖలో భర్తీ అయిన అధికారులు సిబ్బంది స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు.పోలీసు శాఖ నుండి పదవీ విరమణ పొందిన అధికారులు మరియు సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.తమ దైనందిన కార్యక్రమాలలో వ్యాయామం,యోగా,ధ్యానం వంటి వాటిని అనుసరిస్తూ తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.అనంతరం పదవీ విరమణ పొందిన ఆరుగురు అధికారులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి,ఏఓ మంజ్యా నాయక్,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణా రెడ్డి,ఎంటిఓ సుధాకర్,అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు మరియు జిల్లా పోలీస్ అధికారుల సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు ఐక్యతను పెంచుతాయి..

### జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పెసర ప్రభాకర్ రెడ్డి.




**సీకే న్యూస్, తిరుమలాయపాలెం.**క్రీడల్లో మానసిక ఉల్లాసంతో పాటు ఐక్యతను పెంచుతాయని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పెసర ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.. తిరుమలాయపాలెం లో ఫిజికల్ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న దోనవాన్ గంగా ప్రసాద్ పదవి విరమణ వేడుకలలో ప్రధానోపాధ్యాయులు విజయ కుమారి అధ్యక్షతన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పెసర ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ...

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంచడమే కాకుండా, వ్యక్తుల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయని అలాగే శారీరక సామర్థ్యాలను మెరుగుపరచడమే కాకుండా పాల్గొనేవారికి ఆనందాన్ని అందించడం,క్రీడా కార్యక్రమాలుతో పోటీలు ఒక సామాజిక వేదికగా పనిచేసి, వివిధ సమూహాల ప్రజలు కలిసి పాల్గొని, ఐక్యతను ప్రదర్శించడానికి అవకాశాన్ని కల్పిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న ఫిజికల్ డైరెక్టర్లు సైదులు, చంద్రకళ, షబానా, సుజాత ,కవిత, పాపారావు, రాజేశ్వరి మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఏవి నాగేశ్వరరావు, నరేందర్, కట్టా శ్రీనివాస్, హమీద్, శ్యామ్ కుమార్, శోభన, గోపమ్మ, కృష్ణ కళ, విజయలక్ష్మి, శ్రీదేవి, శేషఫని, హను మంతు రఘుబాబు, ప్రసాద్,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## 40 సీట్ లైట్లు రిపేరింగ్ కు 10000 రూపాయలు అందజేత.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 29.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని ఆరూరు గ్రామంలో పంచాయతీ సెక్రెటరీ రమేషు విన్నపం మేరకు.

డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి సౌజన్యంతో గ్రామంలో 40 సీట్ లైట్ రిపేరింగ్ ఖర్చు కు పదివేల రూపాయలు సొంత నిధులు గ్రామపంచాయతీ దగ్గర గ్రామ సెక్రెటరీ కి మెకానిక్ కు సిబ్బంది సమక్షంలో అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కసిర బోయిన లింగయ్య యాదవ్ జక్కిడి సాయి రెడ్డి పోలేపాక నర్సింహ గుండె గాని లక్ష్మణ్ గౌడ్ , వేముల ఎట్టయ్య తదితరులు పాల్గొన్నారు

## 33 మంది జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ల జిల్లా ప్రెస్ క్లబ్.

- బ్రోచర్ ఆవిష్కరించిన జిఎం పర్సనల్ కవిత నాయుడు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ,( సాయి కౌశిక్), ఆగస్ట్ 30,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రత్నకుమార్ ఆధ్వర్యంలో శనివారం సింగరేణి జిఎం పర్సనల్ ఐఆర్ అండ్ పిఎం కవితా నాయుడు, జిఎం పర్సనల్ వెల్ఫేర్, సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కు చెందిన 33 మంది జిల్లా స్టాఫ్ రిపోర్టర్ల తో కూడిన బ్రోచర్‌ను జిఎం పర్సనల్ వెల్ఫేర్ కవితా నాయుడు జిఎం పర్సనల్ వెల్ఫేర్, సిఎస్ఆర్) జి.వి.కిరణ్‌కుమార్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కవితా నాయుడు మాట్లాడుతూ సింగరేణి వార్తల సేకరణలో మీడియా ప్రతినిధులు ముందుండి కవరేజ్ అందిస్తున్నారని, జర్నలిస్టుల కృషి అభినందనీయమని పేర్కొన్నారు. 33 మంది మీడియా ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సింగరేణి కార్పొరేట్ కమ్యూనికేషన్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉదయ్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం.

- సామాజిక బాధ్యతతో.
- పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్.
- ప్రతి ఒక్కరం ఒక మొక్క నాటుదాం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 30,**పాల్వంచ మండలం గుడిపాడు గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం లో పాల్గొని గ్రామస్తులు మరియు విద్యార్థిని విద్యార్థుల తో కలిసి మొక్క నాటి పర్యావరణ గురించి ఉద్దేశించి మాట్లాడిన డిఎస్పి సతీష్ కుమార్ ప్రతి ఒక్క వృక్షమై మనకు ప్రాణవాయువు అందిసాయి. ఆరోగ్యంగా సరిపడా ఫలాలను అందిస్తాయి శనివారం మనం ఆరోగ్యంగా ఉన్నామంటే ఆనాటి పూర్వికులు నాటిన మొక్కలు వృక్షాలుగా మారి స్వచ్ఛమైన సహస సిద్ధమైన వాతావరణం జీవరాశికి ఉపయోగ కరమైన విధంగా ఉంటున్నాయి ఈరోజు మనం నాటిన మొక్కలే రేపటి భావి తరాలకు స్వచ్ఛమైన ఆక్సిజన్ తో పాటు ఫలాలని ఆరోగ్యని అందిస్తాయని పర్యావరణ పరిరక్షణ సహజ పర్యావరణాన్ని రక్షించడానికి కాలుష్యం నిషేధించడానికి పర్యావరణ సమతుల్యత కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని వాటిని పరిరక్షించే బాధ్యత తీసుకోవాలని పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆదివాసి రాష్ట్ర నాయకులు సోయం సత్యనారాయణ, అరేం ప్రశాంత్, తాటి శేషు, కొండ్రు శ్రీరాములు, కోరేం రమేష్, సోయం హరికృష్ణ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొర్స బాబురావు, శ్రీదేవి, సోడే మధు, వంశీ, సందీప్, సంపత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌సి డబ్ల్యు ఏ ఉద్యోగులకు సెప్టెంబర్ 01 న క్యాడర్ స్కీం పదోన్నతి పత్రాల అందజేత.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్ట్ 30,**సింగరేణి సంస్థ లో ఎన్‌సి డబ్ల్యూ ఏ ఉద్యోగులకు 3 పద్ధతులలో పదోన్నతులు లభిస్తాయి. వాటిలో 1. ఖాళీలు భర్తీచేసినప్పుడు. 2. సర్వీస్ లింక్డ్(ఎస్ ఎల్ పి) పదోన్నతులు.3. క్యాడర్ స్కీమ్ పథకాల కింద

ఈ విధానాల ప్రకారం ఎన్‌సి డబ్ల్యు ఏ ఉద్యోగులకు వారి అర్హత ప్రకారం ఈ ఏడాది సెప్టెంబర్ 1వ తేదీ నాడే అందవలసిన క్యాడర్ స్కీం పదోన్నతి పత్రాలను ఎలాంటి జాప్యం లేకుండా గడువుతేది నాడే అందజేయాలని సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు, ఐఏఎస్ ను ఆదేశించారు. వారి ఆదేశాల మేరకు ఎటువంటి జాప్యం లేకుండా నిర్ణీత గడువు తేదీ నాడే అనగా 2025 సెప్టెంబర్ 1 సోమవారం నాడు సంస్థ వ్యాప్తముగా అర్హతగల 356 మంది ఎన్‌సి డబ్ల్యు ఏ ఉద్యోగులకు పదోన్నతి పత్రాలు అందజేయబడునని జనరల్ మేనేజర్(పర్సనల్) ఐఆర్ %ఆ% పిఎం శ్రీమతి కవితా నాయుడు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఏరియాల వారీగా పదోన్నతి పత్రాలు పొందే ఎన్‌సి డబ్ల్యు ఏ ఉద్యోగుల సంఖ్య :కార్పొరేట్ : 31, కొత్తగూడెం ఏరియా: 35, ఇల్లందు ఏరియా : 13, మణుగూరు ఏరియా : 26, ఆర్‌జి-1 ఏరియా: 26 , ఆర్‌జి-2 ఏరియా : 41, ఆర్‌జి-3 ఏరియా : 16, భూపాల పల్లి ఏరియా : 42, శ్రీరాంపూర్ ఏరియా : 68 , మందమర్రి ఏరియా : 40 , బెల్లంపల్లి ఏరియా : 11, ఎస్‌టిపిపి : 7, మొత్తం : 356 మంది ఎన్‌సి డబ్ల్యు ఏ ఉద్యోగులకు సెప్టెంబర్ 01. నాడు క్యాడర్ స్కీం పదోన్నతి పత్రాల అందజేస్తాం అని అన్నారు.

# జిల్లా కోర్టు భవన నిర్మాణ పనుల ను వేగవంతం చేయాలి

- నిర్మాణ పనులను పరిశీలించిన ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) బృందం.

**సి కె న్యూస్ సలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 29** న్యాయవాదులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి ఐ లు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి భువనగిరి జిల్లా కోర్టు భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐ లు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి కోరారు. జిల్లా కోర్టు నిర్మాణపు పనులను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ నూతనంగా నిర్మాణం అవుతున్న జిల్లా కోర్టు భవనం ప్రక్కన అడ్వకేట్లకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఆయన కోరారు. జిల్లాలోని రామన్నపేట చౌటుప్పల్ ఆలేరు కోర్టు భవనా లు లేక న్యాయవాదులు మరియు క్లైంట్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రామన్నపేట ఆలేరు చౌటుప్పల్ కోర్టుల నిర్మాణాలను కూడా చేపట్టాలని వారు కోరారు యాదగిరిగుట్ట




కోర్టుకు స్థలాన్ని మంజూరు చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా అధ్యక్షుడు బొల్లెపల్లి కుమార్ కోశాధికారి బొడ్డు కిషన్ జిల్లా కమిటీ సభ్యులు ఎరుకలి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## విఘ్నేశ్వరునీ నిమజ్జనంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**ఆగస్టు 30 (సీ కే న్యూస్) చేగుంట:**రాష్ట్రవ్యాప్తంగా వినాయక నిమజ్జనం ప్రారంభం కానున్న సందర్భంగా చేగుంట మండల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంద్రుగు శ్రీకాంత్, మాట్లాడుతూ చేగుంట ప్రజలు మరియు వివిధ గ్రామాల ప్రజలు వినాయకుల మండపాల యాజమాన్యం మరియు, ప్రజలు విగ్నేశ్వరుని నిమజ్జనం లో భాగంగా శనివారం నాటి నుంచి నిమజ్జనం ఉన్నందున, ప్రజలు పెద్దలు చిన్నలు, జాగ్రత్త వహించి చెరువుల వద్దకు వెళ్ళినప్పుడు, జాగ్రత్తగా నిమజ్జనం నిర్మించాలి, ఎందుకంటే గత నాలుగు రోజులనుంచి కురిసిన భారీ అతి భారీ వర్షాలకు కుంటలు చెరువులు నిండుగ నిండుకుని ఉన్నాయి కాబట్టి నిమజ్జనం చేసే ప్రతి ఒక్క మండప యజమాన్యం, జాగ్రత్త వహించి నిమజ్జనం విషయంలో అధికారుల సలహా సూచన మేరకు జాగ్రత్తగా నిమజనం తీసుకోవాలని వారు కోరారు,


## పల్లెర్ల గ్రామ ప్రజలు సంఘపాక నవీన్ కుటుంబానికి తోటి విద్యార్థులు తమ వంతు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్

మండలం పల్లెర్ల గ్రామానికి చెందినటువంటి సంఘపాక శివయ్య కుమారుడు సంఘపాక నవీన్ గత కొన్ని రోజుల క్రితం బైకు యాక్సిడెంట్ అయ్యి చనిపోవడం జరిగింది ఆయన తోటి చదువుకున్నటువంటి తోటి విద్యార్థులు పదవ తరగతి మరియు ఇంటర్ బ్యాచ్ వాళ్లు 76,000 500 రూపాయలు ఇవ్వడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న పల్లెర్ల గ్రామ ప్రజలు సంఘ పాక నవీన్ కుటుంబానికి మా వంతు సహాయం చేస్తామని చెప్పి 53000. 500 రూపాయలు ఇవ్వడం జరిగింది గ్రామ పంచాయితీ గ్రూపు నుండి వచ్చినటువంటి డబ్బులు మరియు నవీన్ క్లాస్మేట్స్ ఇచ్చినటువంటి డబ్బులు మొత్తం ఒక లక్ష 30 వేల రూపాయలు సంఘ పాక నవీన్ వాళ్ళ భార్య సంఘపాక సంధ్య మరియు వాళ్ళ పిల్లలకు డబ్బులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కన్నెబోయిన రవికుమార్ మోత్కూర్ శేఖర్. తండా మల్లేష్ సంఘ పాక సతీష్ నాయిని రామ్మోహన్ రెడ్డి సంఘ పాక నరసింహా మేడి చంద్రయ్య వస్తుపుల వెంకటయ్య వస్తుపుల నరసింహ సంఘ పాక ఎల్లమ్మ సంఘ పాక జయమ్మ మేడి శ్రీనివాస్ వస్తుపుల పాపయ్య తదితరులు పాల్గొన్నారు

# ఇంకెప్పుడు తప్పని యూరియా తిప్పలు




**ఆగస్టు 30 (సీ కే న్యూస్) చేగుంట:**చేగుంట మండలం లో రైతన్నకు తప్పని యూరియా తిప్పలు రైతులను తీవ్రంగా వేధిస్తుంది, ఎరువులు వచ్చాయన్న సమాచారం తెలుసుకున్న రైతులు ఉదయం 5, గంటల నుంచి క్యూ లైన్ లో చెట్ల చెప్పులు, బ్యాగులు ఎవరికి వీలైంది వారు విలువలో పెట్టి నిలుచున్నారు, వ్యవసాయ అధికారులు యూరియా కొరత లేదంటేనే చెప్పినప్పటికీ కూడా రైతులు క్యూలో నిలుచున్నారు ఒక్కరికి ఒక బస్తా మాత్రమే ఇస్తామనడంతో, రైతులు నేను మూడెకరాల పంట వేశాను ఒక బస్తా నాకు ఒక బస్తా యూరియా ఇస్తే ఎలా అని తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నాం, తక్షణమే ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను పట్టించుకోని రైతులకు కావాల్సినంత యూరియాను అందించాలని వారు కేంద్రా రాష్ట్ర ప్రభుత్వానికి రైతన్న పక్షాన మరియు చేగుంట రైతన్న పక్షాన అధికారులకు, ముఖ్యంగా ఈ ఒక బస్తా యూరియా కొనుగోలు చేస్తున్నామంటే దీనికి సహకరిస్తున్న చేగుంట పోలీస్ వారికి కృతజ్ఞతలు, తెలుపుతున్నాం అని వారు అన్నారు,

## ఉమ్మడి చిత్తూరు జిల్లా లెవెల్ ఛాంపియన్షిప్ 2025 లో పలమనేరు విద్యార్థిని సన్మానించిన లక్ష్మీపతి మిత్ర బృందం

**పలమనేరు ఆగస్టు 30 సీకే న్యూస్:** నిన్న తిరుపతిలో కెవిఎస్ గ్రౌండ్స్ తుమ్మలగుంటలో జరిగిన, ఉమ్మడి చిత్తూరు జిల్లా లెవెల్ ఛాంపియన్షిప్ 2025 లో, మన పలమనేరుకు చెందిన, యూనివర్సల్ స్కూల్ లో ఎనిమిదవ తరగతి చదువుతున్న, శ్రీపురం సురేష్ కుమార్, గిరిజా వాణిల కుమార్తె, నిధి శ్రీ, రెండవ స్థానంలో నిలిచింది.

అండర్ 14 విభాగంలో లాంగ్ జంప్ 2.95 మీటర్లు. రన్నింగ్ 60 మీటర్స్ 9.95 సెకండ్లు.షాట్ పుట్ బ్యాక్ త్రో 12 మీటర్లు.

ఈ మూడు విభాగాలలో, జిల్లాస్థాయిలో రెండవ స్థానం సంపాదించి, నెక్స్ట్ లెవెల్ కు ఎంపికయింది.

ఈ సందర్భాన్ని పురస్కరించుకొని లక్ష్మీపతి మిత్ర బృందం ఆ అమ్మాయిని శాలువా మెమెంటో నగదు పురస్కారం మరియు పూల బొకేతో సన్మానించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... అమ్మాయి మరిన్ని అవార్డులు భవిష్యత్తులో గెలుచుకోవాలని, అంతర్జాతీయ స్థాయిలో, అథ్లెటిక్స్లో భారతదేశం తరపున



పాల్గొనాలని దీవించి ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ నేషనల్ సెక్రటరీ మధుమోహన్రావు, శ్రీ జ్ఞానేశ్వరి ట్యుటోరియల్స్ ఫౌండర్ లోకేష్ మరియు వ్యాపారవేత్త లక్ష్మీపతి పాల్గొన్నారు.

## సీ ఐ ఆర్ జి శిక్షణ పొందిన పశువైద్యాధికారులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సమావేశం.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 30,**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధ్యక్షతన శనివారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో సీ ఐ ఆర్ జి మఖ్దూం లో శిక్షణ పొందిన పశువైద్యాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, జిల్లా పశువైద్య, పశు సంవర్ధక శాఖాధికారి డాక్టర్ ఎం. వెంకటేశ్వర్లు, మరియు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం మత్తుర సమీపంలో సీ ఐ ఆర్ జి మఖ్దూం లో మేకల పెంపకం, మేకపాలు మరియు వాటి ఉత్పత్తుల తయారీ పై శిక్షణ పొందిన ముగ్గురు పశువైద్యాధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో శాస్త్రీయ పద్ధతిలో మేకల పెంపకం, స్థానిక మేక జాతుల అభివృద్ధి, కృత్రిమ గర్భధారణ, మెరుగైన విత్తనపు పోతుల లభ్యత, పశుగ్రాస రకాలు మరియు దాణా మిశ్రమ పదార్థాల లభ్యత, సమయానుకూల ఆరోగ్య పరిరక్షణ చర్యలు వంటి అంశాలను చర్చించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మేకల పెంపకందారులకు అవగాహన కల్పించడం, షెడ్డు నిర్వహణ, పశుగ్రాస ఉత్పత్తి, అధిక మాంసకృతులు కలిగిన ఆహారం అందించడం, స్థానిక మేకల జాతుల జన్యు అభివృద్ధి వంటి అంశాలను పైలెట్ ప్రాజెక్టుగా ఒక గ్రామం నుంచి ఇద్దరు ఔత్సాహిక పశుపోషక రైతుల ద్వారా అమలు చేయడానికి ప్రణాళిక సిద్ధం చేసి తదుపరి సమావేశాని కి సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ జి. ఆనందరావు (ప్రాథమిక పశు వైద్య కేంద్రం, రామవరం), డాక్టర్ సిహెచ్. బాలకృష్ణ (ప్రాథమిక పశువైద్య కేంద్రం, సారపాక), డాక్టర్ వి. సంతోష్ (ప్రాథమిక పశువైద్య కేంద్రం, చంద్రుగొండ) పాల్గొన్నారు.

## శ్రీ గణేష్ నికి ప్రత్యేక పూజలు నిర్వహించిన యాదవ సంఘం అధ్యక్షులు కసిరబోయిన లింగయ్య యాదవ్ .



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 29.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని అరూరు గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నాలుగవ రోజున యాదవ సంఘం యూత్ అసోసియేషన్ అధ్యక్షులు. తుమ్మల నరసయ్య సేవా కమిటీ అధ్యక్షులు. కసిరబోయిన లింగయ్య యాదవ్ వారి కుటుంబ సభ్యులు పాల్గొని. గణేష్ మహారాజుకు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ గ్రామ శాఖ కమిటీ సభ్యులు యాదవ యూత్ అసోసియేషన్ సభ్యులు యాదవ సంఘం కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా ప్రెస్ క్లబ్ బ్రోచర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్ట్ 30,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు రత్న కుమార్ ఆధ్వర్యంలో వివిధ పత్రికల లో పనిచేస్తున్న 33 మంది జిల్లా స్టాఫ్ రిపోర్టర్లతో రూపకల్పన చేసిన బ్రోచర్‌ను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐ డి ఓ సి కార్యక్రమంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో స్టాఫ్ రిపోర్టర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజంలో ఎదురయ్యే సమస్యలను వెలుగులోకి తెచ్చి ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా వ్యవహరిస్తారని వారి సేవలు వెలకట్టలేని అని . ప్రజా సమస్యలు అధికారుల దృష్టికి తీసుకురావాలని ప్రజలతో మమేకమై ఉండాలని వారు అన్నారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు రత్నకుమార్ ని అభినందించి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ల అందరికీ శుభాకాంక్షలు తెలియజేసిన కలెక్టర్ జితేష్ వి పాటిల్. అనంతరం జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు అందరూ కలెక్టర్ కి శాలువా కప్పి సన్మానించారు.

## వ్యక్తిగత శుభ్రత పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఆగష్టు 30,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచల మారుతీ నగర్ ఆయుష్మాన్ భరత్ ఆరోగ్య మందిర్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సి హేచ్ మానస ఆధ్వర్యంలో స్థానిక వికాస్ డఫ్ అండ్ డం పాఠశాలను సందర్శించారు. అక్కడ ఉన్న విద్యార్థులకు ఆరోగ్య విద్య, వ్యక్తిగత పరిశుభ్రత గురించి వివరించారు. చేతులను ఎలా శుభ్రం చేసుకోవాలో వివరించారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సి హెచ్ మానస మాట్లాడుతూ డెంగ్యూ, మలేరియా వ్యాధులు గురించి జాగ్రత్త వహించాలని, వాటి లక్షణాలు ఎలా ఉంటాయో వారికీ అర్థం అయ్యేలా వివరించారు. పాఠశాలలో ఉన్న విద్యార్థులకు, అధ్యాపకులకు మలేరియా, డెంగ్యూ పరీక్షలు నిర్వహించారు. ఉచితముగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో హెల్త్ అసిస్టెంట్ రమణ, ఏ ఎన్ ఏం బాలనాగమ్మ, ఆశ వర్కర్ సుజాత, పాల్గొన్నారు.వ్యక్తిగత శుభ్రత పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం.

భద్రాద్రి కొత్తగూడెం ఆగష్టు 30

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచల మారుతీ నగర్ ఆయుష్మాన్ భరత్ ఆరోగ్య మందిర్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సి హేచ్ మానస ఆధ్వర్యంలో స్థానిక వికాస్ డఫ్ అండ్ డం పాఠశాలను సందర్శించారు. అక్కడ ఉన్న విద్యార్థులకు ఆరోగ్య విద్య, వ్యక్తిగత పరిశు భ్రత గురించి వివరించారు. చేతులను ఎలా శుభ్రం చేసుకోవాలో వివరించారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సి హెచ్ మానస మాట్లాడుతూ డెంగ్యూ, మలేరియా వ్యాధులు గురించి జాగ్రత్త వహించాలని, వాటి లక్షణాలు ఎలా ఉంటాయో వారికీ అర్థం అయ్యేలా వివరించారు. పాఠశాలలో ఉన్న విద్యార్థులకు, అధ్యాపకులకు మలేరియా, డెంగ్యూ పరీక్షలు నిర్వహించారు. ఉచితముగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో హెల్త్ అసిస్టెంట్ రమణ, ఏ ఎన్ ఏం బాలనాగమ్మ, ఆశ వర్కర్ సుజాత, పాల్గొన్నారు.

## ఆత్మకూరు మండల కేంద్రంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనురాధ రామ్ దయాకర్ రెడ్డి పదవి విరమణ సందర్భంగా

**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్** :ఆత్మకూరు మండల కేంద్రంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనురాధ రామ్ దయాకర్ రెడ్డి పదవి విరమణ సందర్భంగా సన్మానించిన బిజెపి మండల నాయకులు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ మండల ప్రధాన కార్యదర్శి రేగడి మచ్చ గిరి జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి బండారు సత్యనారాయణ బీజేవైఎం జిల్లా నాయకులు మజ్జిగ నరేష్ తదితరులు పాల్గొన్నారు



# ఇల్లందు సబ్ జైల్ ను సందర్శించిన జడ్జీ

- ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి .
- ఇల్లందు జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ( వెంకటేష్) ఆగస్టు 30 :** ఇల్లందు పట్టణ సబ్ జైల్ ను శనివారం జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి సందర్శించారు. సబ్ జైల్ పరిసరాలను, వంటశాలను పరిశీలించారు. వర్షాకాలం వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఖైదీలు పరిశుభ్రత పాటించాలని సూచనలు చేశారు.అనంతరం పలు రికార్డులు తనిఖీ చేశారు. ఖైదీలకు మెనూ ప్రకారం సదుపాయాలు అందుతున్నాయో లేవో అడిగి తెలుసుకున్నారు. జైలు జీవితం ఒక పాఠం గా చేసుకొని నేరారోపణ ఎదుర్కొంటున్న ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలని, జైలు నుండి విడుదలైన అనంతరం జైలు జీవితం మర్చిపోయి సంఘంలో మంచి వ్యక్తులుగా గుర్తింపు తెచ్చుకోవాలని తెలిపారు. అనంతరం ఖైదీలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అధ్యక్షులు కాంపెల్లి ఉమ మహేశ్వర రావు , ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, సబ్ జైల్ సూపర్డెంట్ చంద్రశేఖర్ ,హెడ్ వార్డెన్, భుజరంగ రాజు, జైలు సిబ్బంది, భాస్కర్, శ్రీనివాస్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాహితి భద్రాచలం శాఖ ఆధ్వర్యంలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఆగస్టు 30,**
తెలంగాణ సాహితి భద్రాచలం శాఖ ఆధ్వర్యంలో స్థానిక శాఖా గ్రంథాలయంలో తాతోలు దుర్గాచారి అధ్యక్షతన తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.తొలుత స్వేతాసతీష్ చిన్నారి చిరంజీవి సందీక్ష చక్కటి సాంప్రదాయ నృత్య గీతం తో సహా ప్రారంభమైంది.సభాధ్యక్షులు మాట్లాడుతూ వ్యావహారిక భాషా పితామహుడు గిడుగు రామమూర్తి పంతులు జయంతి నే తెలుగు భాషా దినోత్సవం జరుపుకుంటున్నామని,పరభాషా వ్యామోహంలో తెలుగు భాష నిరాదరణకు గురి ఔతోందని..భాషా పండితులు, సాహితీవేత్తలు, కవులు,గాయకులు బాధ్యతగా తెలుగు భాషను కాపాడుకోవాలని..సందేశమిచ్చారు.అతిథిగా పాల్గొన్న మాగంటి వారసులు,ఎల్.ఎఫ్.స్కూల్ కర స్పాండెంట్,.. సాయి సూర్య మాట్లాడుతూ తెలుగు భాష ఔన్నత్యాన్ని,కథలు,పాటలుగా తల్లిదండ్రులు పిల్లలకు నేర్పుతూ మాతృభాష ను కాపాడాలన్నారు. విశ్రాంత తెలుగు ఉపాధ్యాయిని.. రాళ్ళబండి వాణీ దేవి తెలుగు ఘన కీర్తిని చాటారు.ప్రముఖ కవయిత్రి చిట్టే లలిత.. తెలుగు నేలపై పుట్టడం అదృష్టమన్నారు. కవిగాయకులను ఘనంగా సత్కరించారు. కార్యదర్శి నాగలక్ష్మి వందనాలు తెలిపారు.ద

# కొత్త స్థానంలో నూతన ఉత్సాహంతో పని చేసి వంద శాతం లక్ష్యాలను సాధించాలి.....

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- విజయవంతంగా జరిగిన 148 సెర్ప్ ఉద్యోగుల బదిలీ
- సెర్ప్ ఉద్యోగుల బదిలీ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఆగస్టు- 30:**కొత్త స్థానంలో నూతన ఉత్సాహంతో పని చేసి వంద శాతం లక్ష్యాలను సాధించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, స్థానిక టి.టి.డి.సి. భవనంలో శనివారం జరిగిన సెర్ప్ ఉద్యోగుల బదిలీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ సెర్ప్ ముఖ్య కార్యనిర్వహణాధికారి మార్గదర్శకాలు, జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఖమ్మం జిల్లాలో సెర్ప్ ఉద్యోగుల బదిలీలు విజయవంతంగా పూర్తి చేసామని అన్నారు. జిల్లాలో 94 మంది యల్ 2, పది మంది యల్ 1, 44 మంది యం.యస్.సి.సి మొత్తం 148 మంది సెర్ప్ ఉద్యోగులను వారు కోరుకున్న స్థానంలో సీనియారిటీ బట్టి కౌన్సిలింగ్ ద్వారా బదిలీ చేయడం జరిగిందని అన్నారు.సెర్ప్ ఉద్యోగులు నూతన స్థానంలో ఉత్సాహంతో పనిచేసి వారికి కేటాయించిన లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎన్. సన్యాసయ్య, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారిణి ఆర్. జయశ్రీ, డిపిఎం, ఏపీఎంలు, సెర్ఫ్ ఉద్యోగులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్యాక్స్ కేంద్రాల ద్వారా నేరుగా రైతులకు యూరియా పంపిణీ

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- పాలేరు నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద ప్యాక్స్ సెంటర్ లు, సబ్ సెంటర్ ల ద్వారా మాత్రమే యూరియా పంపిణీకి ఏర్పాట్లు
- పాలేరు నియోజకవర్గంలో ప్యాక్స్ ద్వారా యూరియా పంపిణీ పైలెట్ ప్రాజెక్టుపై సమీక్షించిన అదనపు కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం ఆగస్టు -30:**
ప్యాక్స్ కేంద్రాలు, ఉప కేంద్రాల ద్వారా నేరుగా రైతులకు యూరియా పంపిణీకి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్, పాలేరు నియోజకవర్గంలో ప్యాక్స్ ద్వారా యూరియా పంపిణీ పైలెట్ ప్రాజెక్టుపై సంబంధిత అధికారులతో శనివారం సాయంత్రం సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ శాఖ మంత్రివర్యుల ఆదేశాల మేరకు పైలట్ ప్రాజెక్ట్ క్రింద పాలేరు నియోజకవర్గం పరిధిలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా మాత్రమే ఈ సీజన్ లో రైతులకు యూరియా పంపిణీ చేయాలని, ప్రైవేట్ డీలర్లకు కేటాయింపులు ఉండవని అదనపు కలెక్టర్ తెలిపారు. రాబోయే మంగళవారం నుంచి ప్యాక్స్ కేంద్రాలు, ప్యాక్స్ ఉప కేంద్రాల ద్వారా యూరియా పంపిణీ ప్రారంభించాలని అదనపు కలెక్టర్ అన్నారు. పాలేరు నియోజకవర్గం పరిధిలో ప్రతి 2500 ఎకరాల భూ విస్తీర్ణానికి ప్యాక్స్ ద్వారా రైతులకు యూరియా అందించడం జరుగుతుందని, పాలేరు నియోజకవర్గం పరిధిలో ఇప్పటికే వున్న ప్యాక్స్ కేంద్రాలకు అదనంగా 34 ఉప కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, వీటికి వ్యవసాయ విస్తరణ అధికారులను ఇంచార్జి లుగా నియమించామని అన్నారు. ఉప కేంద్రాల నిర్వహణకు అవసరమైన ఈ పాస్ యంత్రాలు, లైసెన్సులు త్వరగా అందేలా జిల్లా వ్యవసాయ అధికారి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి సబ్ సెంటర్ కు అవసరం మేరకు యూరియా స్టాక్ ప్రత్యేక వాహనాల్లో చేరేలా మార్క్ ఫెడ్ మేనేజర్ చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ప్యాక్స్ పరిధిలో కేటాయించిన రూట్ అధికారి స్టాక్ సంబంధిత సెంటర్ కు చేరేలా పర్యవేక్షించాలని అన్నారు. యూరియా విక్రయాల సమయంలో స్టాక్ రిజిస్టర్, సేల్ రిజిస్టర్ నిర్వహణ, ఈ పాస్ యంత్రాల వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రైతుల ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం పరిశీలించి యూరియా ఇవ్వాలని అదనపు కలెక్టర్ తెలిపారు. యూరియా బ్యాగ్ అమ్మిన తర్వాత వచ్చిన డబ్బును సంబంధిత ప్యాక్స్ సీఈఓ కు అందించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పంచాయతీరాజ్ , రెవెన్యూ, వ్యవసాయ, ఇతర శాఖల నుంచి ఉప కేంద్రాల నిర్వహణ కు అవసరమైన సిబ్బందిని డిప్యూటేషన్ పై తీసుకున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. యూరియా పంపిణీ చేసే ప్యాక్స్ సెంటర్ ల వద్ద, యూరియా తరలింపు ప్రక్రియలో అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు. రైతులకు యూరియా పంపిణీ చేసేందుకు వీలుగా ఉప కేంద్రాలకు తాత్కాలిక ప్రాతిపదికన లైసెన్స్ లను జారీ చేశామని అన్నారు. సబ్ సెంటర్ కు వచ్చే యూరియా స్టాక్ వచ్చిన రోజే రైతులకు పంపిణీ చేయాల్సి ఉంటుందని అన్నారు. యూరియా స్టాక్ వచ్చిన రోజు సిబ్బంది మొత్తం అందుబాటులో ఉంటూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.యూరియా పంపిణీ అంశం ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, పాలేరు నియోజకవర్గం పరిధిలో యూరియా పంపిణీ అంశం ప్రత్యక్షంగా రెవెన్యూ శాఖ మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ లు పర్యవేక్షిస్తారని, ఎటువంటి అక్రమాలు, అవకతవకలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. యూరియా పంపిణీ ఉపకేంద్రాల ఏర్పాటు పై రైతులకు సమాచారం అందించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. భారీ క్యూ లైన్ ల అవసరం లేకుండా ఏ సమయంలో వచ్చి ఎరువులు తీసుకోవాలో రైతులకు నిర్దిష్ట సమాచారం తెలియజేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, పాలేరు నియోజక వర్గ ప్రత్యేక అధికారి రమేష్, అసిస్టెంట్ కో ఆపరేటివ్ రిజిస్ట్రార్ అన్వర్, కూసుమంచి ఏడిఏ ఎం. సతీష్, ఏ ఓ టెక్నికల్ ఎస్. పవన్ కుమార్, ఎంపిఈఓలు, ఎంపిడిఓలు, ఎంఏఓలు, డిటిలు, ఆర్ఐలు, ఎంపిఓలు., ఇరిగేషన్ ఏఈ లు, ఏఈఓ., విఏఓ., పంచాయతీ సెక్రటరీలు, సొసైటీ సీఈఓలు, సొసైటీ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కాలేశ్వరం ప్రాజెక్టు రివ్యూ మీటింగ్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి దయానంద్ దంపతులు

**సికె న్యూస్ ప్రతినిధి** :హైదరాబాద్ ఎర్రమంజిల్ జల సౌదాలో ( ఇరిగేషన్ అండ్ క్యాడ్ డిపార్ట్మెంట్ ) తెలంగాణ ఇరిగేషన్ శాఖ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కాలేశ్వరం ప్రాజెక్టు రివ్యూ మీటింగ్ లో రాష్ట్ర మంత్రులు మరియు సహచర శాసనసభ్యులతో కలిసి రివ్యూ మీటింగ్ లో పాల్గొన్న సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మరియు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్
కాలేశ్వరం ప్రాజెక్టు రివ్యూ మీటింగ్ అనంతరం ఎమ్మెల్యే రాగమయి దయానంద్ మరియు దయానంద్ విజయ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు బట్టి విక్రమార్క ని మరియు మంత్రులు రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రి వాకిటి శ్రీహరి,అడ్లూరి లక్ష్మణ్, ఐ టి శాఖ మంత్రి దుద్దుల శ్రీధర్ బాబు ని కలుసుకోవడం జరిగింది అదే విధంగా సహచర శాసనసభ్యులు యశస్విని రెడ్డి, రాందాస్ నాయక్ మరియు పలువురు ఎమ్మెల్యేలను కలుసుకోవడం జరిగింది.



# ఛలో కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయండి , ఎస్ ఎఫ్ ఐ పిలుపు

**హనుమకొండ జిల్లా సికె న్యూస్ ప్రతినిధి** మంద శ్రీకాంత్ లిఎస్ ఎఫ్ ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి గారి ఆధ్వర్యంలో
తేదీ .2025.సెప్టెంబర్ రెండ వ తేదీన మంగళవారం రోజున ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే చలో కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్ మంద శ్రీకాంత్ అన్నారు శనివారం రోజున రామ్ నగర్ లోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ను ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ రెండవ తేదీన హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడించడం జరుగుతుందన్నారు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పట్టించుకోవడంలో పూర్తిగా విఫలమైంది అన్నారు రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్న కూడా వారి సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు రాష్ట్రంలో ఎన్ని వేల కోట్ల దాకా స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ పెండింగ్లో ఉందన్నారు అలాగే పెండింగ్లో ఉన్నటువంటి మెస్ కాస్మోటిక్ చార్జీలను



తక్షణమే విడుదల చేయాలి అన్నారు అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలకు %బావీఎ% హాస్టల్స్ కు సొంత భవనాలు ఏర్పాటు చేయాలి అన్నారు అలాగే నూతన విద్యా విధానాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ లో తీర్మానం చేయాలన్నారు అలాగే రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ యూనివర్సిటీల అభివృద్ధి కొరకు అధిక నిధులు కేటాయించాలన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాడీ రెండు సంవత్సరాలు అవుతున్న కూడా రాష్ట్రానికి విద్య శాఖ మంత్రి లేకపోవడం సిగ్గు చేటు అన్నారు ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు విద్యారంగ సమస్యలను పట్టించుకోని వెంటనే పరిష్కరించాలన్నారు సెప్టెంబర్ రెండో వ తేదీన నిర్వహించే చలో కలెక్టరేట్ ముట్టడిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బిరెడ్డి జస్వంత్ జిల్లా కమిటీ సభ్యులు మల్లేష్ పవన్ కుమార్ రాహుల్ ప్రశాంత్ సందీప్ రాజ్ కుమార్ సాగర్ సాయి తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ అసెంబ్లీ.. - ఫస్ట్ డే - ఏం చేశారంటే!



తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు.. శనివారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు సహజంగానే ఏ సభ అయినా.. ప్రశాంత వాతావరణంలో ప్రారంభమవుతుంది. అలానే తెలంగాణ అసెంబ్లీ కూడా ప్రశాంతంగా ప్రారంభమైంది. కానీ, సభలో ప్రధానప్రతిపక్షం బీఆర్ఎస్ పక్షం ఆలస్యంగా వచ్చింది. వచ్చిన తర్వాత.. రైతుల సమస్యలపై చర్చకు తీర్మానం ఇచ్చారు. కానీ, తొలిరోజు పలు విషయాలు ఉన్నాయని.. ముందు వాటిని తీసుకుంటామని స్పీకర్ ప్రసాదరావు స్పష్టం చేశారు. దీంతో బీఆర్ఎస్ సభ్యులు తమ తమ స్థానాల్లో నిలబడి నిరసన వ్యక్తం చేశారు.మరోవైపు.. తొలిరోజు అసెంబ్లీలో మూడు మాసాల కిందట అనారోగ్యంతో మృతి చెందిన జూబ్లీహిల్స్ బీఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు సంతాపం ప్రకటించారు. దీనిపై మంత్రులు సంతాప తీర్మానం ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా ఈ తీర్మానం ప్రవేశ పెట్టామని.. మంచి నేత విషయంలో చర్చించేందుకు తమకు భేషజాలు లేవన్నారు. తనకు మాగంటితో అనేక విషయాల్లో సంబంధ బాంధవ్యాలు ఉన్నాయని చెప్పారు. ఆయన మంచి నాయకుడిగా ప్రజల గుర్తింపు సాధించారని తెలిపారు.

టీడీపీలో ఉన్నప్పుడు ఇరువురు.. చేసిన పనులను ఈ సందర్భంగా సీఎం చెప్పారు. విద్యార్థి స్థాయిలోనే మాగంటి రాజకీయాల్లోకి వచ్చారని, ఆయన అనేక రంగాల్లో తన ప్రతిభను చాటుకున్నారని తెలిపారు. విద్యార్థి నేతగా , ప్రజాప్రతినిధిగా, సినీ నిర్మాతగా రాణించారన్నారు. అనంతరం... పలువురు మంత్రులు కూడా సంతాప తీర్మానంపై ప్రసంగించారు.

**మండలిలో..**

శాసన మండలి సమావేశాలు కూడా శనివారమే ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కొత్తగా మండలిలో ప్రవేశించిన వారికి రాజ్యాంగ ప్రతులు అందించారు. అనంతరం వారిని సభకు పరిచయం చేశారు. ఈ కార్యక్రమం తర్వాత.. మండలిలోనూ.. సంతాప తీర్మానాలు ప్రవేశ పెట్టారు. మాజీ ఎమ్మెల్సీలు రత్నాకర్, రంగారెడ్డి మృతిపట్ల సభ్యులు తమతమ భావాలను వ్యక్తం చేశారు.

**సోమవారానికి వాయిదా..**

ఈ సంతాప తీర్మానాల అనంతరం.. ఉభయ సభలు సోమవారానికి వాయిదా పడనున్నాయి. అయితే.. శనివారం మధ్యాహ్నం బిజినెస్ అడ్వయిజరీ కమిటీ(బీఏసీ) భేటీ అయి సభలను ఎన్ని రోజులు నిర్వహించాలనే విషయంపై చర్చించనున్నాయి. దాని ప్రకారమే.. సోమవారం నుంచి సభలు జరగనున్నాయి.

# జగన్ ఫుల్ సేఫ్.. రీజన్ ఇదే... !



వైసీపీ అధినేత జగన్ సేఫ్ గా ఉన్నారా? ఆయనపై ఈగ వాలే అవకాశం కూడా లేదా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం కీలకమైన మూడు అంశాలను తీసుకుని విచారణ జరిపిస్తోంది. వీటిల్లో ప్రధానంగా వైసిపి హయాంలో జరిగిన మద్య కుంభకోణం లో అనేక మందిని అరెస్ట్ చేశారు. ఇంకా దీని విచారణ కొనసాగుతోంది. ఇప్పటివరకు దాఖలు చేసిన రెండు చార్జ్ షీట్లలో కూడా జగన్ పేరును అధికారులు ప్రస్తావించారు. అయితే, అనూహ్యంగా ఉపరాష్ట్రపతి ఎన్నికల వ్యవహారం తెర మీదకు వచ్చిన తర్వాత ఈ విచారణ మందగించింది.దీని వెనక బిజెపి పెద్దల వ్యూహముందుని, బిజెపి వైపు నుంచి ఒత్తిడి పెరగడంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసు విషయంలో నెమ్మదించింది అన్న ప్రచారం జరుగుతోంది. ఇక రెండోది.. ముఖ్యంగా రాష్ట్రాన్ని కుదిపేసిన వ్యవహారం వివేకానంద రెడ్డి దారుణ హత్య కేసు. ఈ విషయంలో కూడా జగన్ సేఫ్ అయిపోతున్నారు అన్న ప్రచారం జరుగుతోంది. కేంద్రంలోని పెద్దలు వైసిపి తో టచ్ లో ఉండడం, వైసిపి నేతలకు పుట్టినరోజు శుభాకాంక్షలు, పెళ్లిరోజు శుభాకాంక్షలు చెబుతూ ఉండడం ప్రతి చిన్న విషయానికి వైసీపీ నాయకులను పొగడ్డం వంటివి ఆసక్తిగా మారింది.

దీంతో ఈ కేసులో కీలక ఆరోపణలు ఎదుర్కొంటున్న నాయకులు సైతం ఆనందంగా ఉన్నారు. అదే విధంగా జగన్ అయితే అసలు ఈ విషయాన్ని పట్టించుకోనట్టే వ్యవహరిస్తున్నారు. దీన్నిబట్టి బిజెపి నుంచి ఏ తరహా సహకారం లభిస్తుంది? అన్నది స్పష్టమవుతోందని రాజకీయ వర్గాల్లో చర్చగా మారింది. ఇక మూడో అంశం వైసిపి హయాంలో జరిగిన జగనన్న ఇళ్ల కార్యక్రమం. దీనిలో కూడా అవకతవకలు జరిగాయని భారీ ఎత్తున వైసిపి నాయకులు ప్రభుత్వ సొమ్మును కాజేశారు అన్న విమర్శలు ఉన్నాయి. దీనిపై కూడా విచారణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నేల కిందట నిర్ణయించుకుంది. ఎక్కడెక్కడ అవకతవకలు జరిగాయో.. ఎక్కడెక్కడ విమర్శలు వచ్చాయో.. ఆయా ప్రాంతాల్లోని జగనన్న కాలనీలపై విచారణ చేపట్టి తక్షణం చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు కూడా భావించారు. అయితే అనూహ్యంగా ఇది కూడా తెరచాటుకు వెళ్లిపోయింది. దీని వెనుక కూడా బిజెపి పెద్దలకు వ్యూహం అన్నది టిడిపి నేతల మధ్య జరుగుతున్న చర్చ. ఇలా ప్రతి విషయంలోనూ ఇక జగన్ జోలికి రాష్ట్ర ప్రభుత్వం వెళ్లే అవకాశం ఉండకపోవచ్చు అని తెలుస్తోంది. అయితే రాజకీయంగా మాత్రం విమర్శలు ప్రతి విమర్శలు కామనే.ఖకానీ, భారీ స్థాయిలో చర్యలు తీసుకునే లాగా చట్టం ముందు నిలబెట్టేలాగా ఇకపై పరిస్థితులు ఉండకపోవచ్చు అని అంటున్నారు. ప్రధానంగా ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో వైసీపీ బీజేపీ వైపు మొగ్గు చూపడం, కాంగ్రెస్ వైపు నుంచి ఒత్తిళ్లు వచ్చినప్పటికీ వైసీపీ చలించకుండా బిజెపి కోసమే నిలబడినట్టుగా సంకేతాలు పంపించిన నేపథ్యంలో పూర్తిస్థాయిలో జగన్‌కు రక్షణ కల్పించే దిశగా బిజెపి పెద్దలు వ్యూహాత్మకంగా పావులు కలిపినట్టు సమాచారం. మరి ఇది ఏమేరకు ఫలిస్తుందో చూడాలి.

# అమెరికా వాణిజ్య యుద్ధానికి భారత్ కౌంటర్ ప్లాన్



అమెరికా ఇటీవలి కాలంలో భారత్‌పై విధించిన 50% దిగుమతి సుంకం కేవలం ఒక వాణిజ్య చర్య మాత్రమే కాదు.. అది ఆర్థిక, రాజకీయ, వ్యూహాత్మక అంశాల సమ్మేళనం. ఈ చర్య వెనుక ఉన్న లోతైన కారణాలు, దాని ప్రభావాలు.. భారత్ తీసుకోగల చర్యలు ఇప్పుడు ఆసక్తి రేపుతున్నాయి.

**అమెరికా వాణిజ్య దాడి వెనుక కారణాలు**

అమెరికా ప్రభుత్వం ఈ భారీ సుంకాన్ని విధించడానికి ప్రధానంగా నాలుగు ముఖ్య కారణాలను చూపుతోంది.

వాణిజ్య లోటు : అమెరికాకు భారత్‌తో ఉన్న వాణిజ్య లోటు చాలా కాలంగా ఒక ప్రధాన సమస్యగా ఉంది. అమెరికా అభిప్రాయం ప్రకారం.. భారతదేశం అమెరికన్ ఉత్పత్తులైన వ్యవసాయ వస్తువులు, వైద్య పరికరాలు.. టెక్ ఉత్పత్తులపై అధిక సుంకాలు విధిస్తోంది. అదే సమయంలో అమెరికా భారతీయ ఉత్పత్తులపై తక్కువ సుంకాలు వసూలు చేస్తోంది. ఈ అసమానతను తగ్గించడానికే ఈ 50% సుంకం విధించబడింది. అమెరికా ఫస్ట్ నినాదాన్ని బలంగా వినిపించడం కూడా దీని వెనుక ఉన్న లక్ష్యం.

దేశీయ పరిశ్రమల రక్షణ: చైనా, జర్మనీ వంటి దేశాల నుంచి దిగుమతులు పెరిగి తమ దేశీయ పరిశ్రమలకు నష్టం జరుగుతుందని అమెరికా భావిస్తోంది. అదే విధంగా స్టీల్, అల్యూమినియం, టెక్స్‌టైల్ , ఎలక్ట్రానిక్స్ వంటి రంగాలలో భారత్ ఎగుమతులు కూడా అమెరికన్ పరిశ్రమలకు ముప్పుగా పరిణమించవచ్చని వాషింగ్టన్ అంచనా వేసింది. అందువల్ల తమ దేశీయ తయారీదారులను కాపాడటానికి ఈ రక్షణాత్మక చర్య తీసుకుంది.

**రాజకీయ లెక్కలు:** ఎన్నికల వేళ ట్రంప్ అమెరికా ఫస్ట్ అని హామీ ఇచ్చి గెలిచారు. అదే అమలు చేస్తున్నారు. తమ దేశ ఆర్థిక ప్రయోజనాలను కాపాడటంలో తమ ప్రభుత్వం ఎంత నిబద్ధతతో ఉందో ఓటర్లకు చూపించడానికి "అమెరికా ఫస్ట్" నినాదాన్ని టారిఫ్‌ల ద్వారా బలపరిచే ప్రయత్నం జరుగుతోంది. ఇది దేశీయ ఓటర్లను ఆకట్టుకోవడానికి ఒక వ్యూహాత్మక అస్త్రంగా పనిచేస్తుంది.

**భూదౌత్య ఒత్తిడి :** వాణిజ్య సుంకాలు కేవలం ఆర్థిక అంశాలే కాకుండా వ్యూహాత్మక సాధనాలు కూడా. అమెరికా భారత్‌ను రష్యాపై ఉన్న ఆయుధ , చమురు ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని కోరుతోంది. అలాగే ఇండో-పసిఫిక్ ప్రాంతంలో అమెరికా వ్యూహానికి మరింత మద్దతు ఇవ్వాలని ఆశిస్తోంది. సుంకాలు విధించడం ద్వారా ఈ కీలక అంశాలపై చర్చల కోసం భారత్‌ను దౌత్యపరంగా ఒత్తిడిలోకి తీసుకురావాలని అమెరికా భావించింది.

**భారత్‌పై ప్రభావం**

అమెరికా చర్య భారత ఆర్థిక వ్యవస్థపై అనేక విధాలుగా ప్రభావం చూపుతుంది. ఎగుమతుల నష్టం వాటిల్లుతోంది. 50% సుంకం కారణంగా అమెరికాకు భారత ఎగుమతులు తీవ్రంగా దెబ్బతింటాయి. ముఖ్యంగా టెక్స్‌టైల్స్, జౌళి, చేతిపనులు, రత్నాలు , ఆభరణాలయి, ఆటో విడిభాగాలు వంటి రంగాల నుండి బిలియన్ల డాలర్ల ఎగుమతి ఆదాయం కోల్పోయే ప్రమాదం ఉంది. రూపాయిపై ఒత్తిడి పడుతోంది. ఎగుమతులు తగ్గడం వల్ల విదేశీ మారక ద్రవ్యం (ముఖ్యంగా డాలర్ల) ప్రవాహం తగ్గుతుంది. ఇది భారత రూపాయి విలువపై ఒత్తిడిని పెంచుతుంది, తద్వారా దిగుమతులు ఖరీదైనవిగా మారతాయి. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల సంక్షోభం తలెత్తనుంది. అమెరికా మార్కెట్‌పై ఎక్కువగా ఆధారపడిన చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటాయి. ఈ రంగాలలో వేల సంఖ్యలో ఉద్యోగాలు ప్రమాదంలో పడే అవకాశం ఉంది. ఈ పరిస్థితిని భారత ప్రభుత్వం ఎలా ఎదుర్కొంటుందనేది ఒక పెద్ద సవాలు. ప్రతిగా ప్రతీకార సుంకాలు విధించాలా, లేదా దౌత్యపరమైన చర్చల ద్వారా పరిష్కారాన్ని అన్వేషించాలా అనే సందిగ్ధత ఎదురవుతుంది.

**ప్రపంచవ్యాప్త ప్రభావం- భారత్ సాధ్యమైన చర్యలు**

ఈ వాణిజ్య యుద్ధం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రభావం చూపుతుంది. ఇది ప్రపంచ వాణిజ్య సంస్థ (%ఔూ%)లో వివాదాలకు దారితీస్తుంది. గ్లోబల్ సప్లై చైన్‌లపై ఆధారపడిన బహుళజాతి కంపెనీలు తమ వ్యూహాలను మార్చుకునే అవకాశం ఉంది. ఈ పరిస్థితులకు భారత్ మూడు రకాలుగా స్పందించవచ్చుప్రతీకార సుంకాలు విధించాలి. అమెరికా నుండి దిగుమతి అయ్యే బాదం, యాపిల్, హార్లే డేవిడ్‌సన్ బైక్‌లు వంటి ఉత్పత్తులపై సుంకాలు పెంచడం. ఇది అమెరికాపై కూడా ఆర్థిక ఒత్తిడిని పెంచుతుంది. అమెరికాతో దౌత్యపరమైన చర్చలు జరిపి, సుంకాలు తగ్గించడానికి లేదా ఉపసంహరించుకోవడానికి ప్రయత్నించాలి. మార్కెట్ వైవిధ్యం కేవలం అమెరికాపై ఆధారపడకుండా, దక్షిణాసియా, ఆఫ్రికా, యూరప్ వంటి ఇతర ప్రాంతాలలో కొత్త మార్కెట్లను అన్వేషించి, ఎగుమతులను పెంచుకోవడం. దేశీయ పరిశ్రమలను బలోపేతం చేయడం ద్వారా అంతర్జాతీయ మార్కెట్‌ల ఒత్తిడిని తట్టుకునేలా చేయడం.

ఈ వివాదం కేవలం ఆర్థిక సమస్య కాకుండా, రెండు దేశాల మధ్య ఉన్న రాజకీయ-వ్యూహాత్మక సంబంధాల ప్రతిబింబం. దీర్ఘకాలంలో ఇది పరిష్కారం కాకపోతే ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు కూడా సవాళ్లను సృష్టించవచ్చు.

# ఆపరేషన్ సింధూర్ లో ఉపయోగించిన ఆయుధాలు ఇవే... ఐఏఎఫ్ అధికారి నర్మదేశ్వర్ తివారీ



పహల్గమ్ఉగ్రదాడికి భారత వైమానిక దళం ప్రతిస్పందనగా చేపట్టిన ఆపరేషన్ సింధూర్ భారత సైన్యానికీ, అంతర్జాతీయ సమాజానికీ ఒక కీలక పరిణామంగా నిలిచింది. ఈ ఆపరేషన్‌లో 50 కంటే తక్కువ ఆయుధాలను ఉపయోగించి, పాక్ ఆక్రమిత కశ్మీర్, పాకిస్థాన్ లోని కీలక లక్ష్యాలను ఛేదించడం వైమానిక దళం యొక్క అత్యున్నత శక్తిని ప్రతిబింబించింది. ఎయిర్ మార్షల్ నర్మదేశ్వర్ తివారీ తెలిపిన వివరాలు, ఈ వ్యూహం యొక్క వివిధ కోణాలను బాగా అర్థం చేసుకునే అవకాశం ఇస్తున్నాయి.

**ఆపరేషన్ సింధూర్ వ్యూహాత్మక విజయం**

ఆపరేషన్ సింధూర్‌లో భారత వైమానిక దళం వినియోగించిన వ్యూహం సమర్థవంతంగా అమలు చేయబడింది. "యుద్ధం ప్రారంభించడం సులభం, కానీ దాన్ని ముగించడం చాలా కష్టం" అన్న మాటలు ఎయిర్ మార్షల్ తివారీ వ్యూహాత్మకతను స్పష్టం చేస్తున్నాయి. ప్రతి దాడి, ప్రతి సమయం, ప్రతి లక్ష్యం ఖచ్చితంగా ప్రణాళిక ప్రకారం ఏర్పడినవే. 50 ఆయుధాల ద్వారా వేగవంతంగా చేసిన మిసైల్ దాడులు, పాక్ సేనను సీజ్‌ఫైర్‌కు ఒప్పించే విధంగా ప్రభావం చూపించాయి.

**"ప్రతీకారం, సమయం... వ్యూహాత్మక దృష్టి"**

పహల్గమ్ లో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకోవడం కోసం భారత సైన్యం వివిధ లక్ష్యాలను శ్రద్ధగా ఎంచుకుంది. ఏప్రిల్ 22న జరిగిన దుర్ఘటనకు వెంటనే ప్రతిస్పందనగా, 29 నాటికి మే 5న ఆపరేషన్ ప్రారంభించడానికి ప్రణాళిక రూపొందించారు. ఈ ప్రక్రియను అమలు చేయడం ద్వారా, భారత వైమానిక దళం అవసరమైన సమయాన్ని, స్థలాన్ని, లక్ష్యాన్ని ఖచ్చితంగా నిర్ణయించి, ఆపరేషన్‌ను విజయవంతం చేసింది.

**పాకిస్థాన్ సీజ్‌ఫైర్: అంతర్జాతీయ ప్రభావం**

మిసైల్ దాడులు, లక్ష్యాలను ఛేదించడం, భారత వైమానిక దళం యొక్క కచ్చితత్వాన్ని ప్రపంచానికి తెలియజేశాయి. భారత సైన్యం 50 ఆయుధాలతో పాక్ కు భారీ నష్టం కలిగించి, 10 మే నాటికి పాక్ సీజ్‌ఫైర్‌కు దిగింది. ఈ పరిణామం, పాకిస్థాన్ యొక్క సరిహద్దు నిర్ణయాలపై ఆలోచించాల్సిన సమయాన్ని కలిగించింది. ప్రపంచం భారత సైన్యం యొక్క సమర్థతను, వ్యూహాన్ని పరిగణలోకి తీసుకుని దీనిని ఒక గమనార్హ విజయంగా చూశింది.

**భారత సైన్యం శక్తి.. సమర్థత**

ఆపరేషన్ సింధూర్‌లో భారత సైన్యం చూపిన శక్తి, వ్యూహాత్మక దృష్టి, నిపుణత అంతర్జాతీయ యుద్ధవేదికలలో భారత సైన్యం తన పై ఉన్న వృద్ధి మరియు సమర్థతను చెప్తున్నాయి. 50 ఆయుధాలతో, పాక్ గడ్డపై సరిహద్దు వద్ద కచ్చితమైన లక్ష్యాలను ఛేదించడం, భారత సైన్యం యొక్క గమ్యాన్ని సాధించడంలో ఉన్న ప్రావీణ్యతను మనకు చూపించింది. ఈ ఆపరేషన్ ద్వారా భారత సైన్యం తన వైమానిక శక్తిని, వ్యూహాత్మక మేధస్సును, అనుకూలతను సమర్థంగా చాటుకుంది. ప్రపంచం ఈ విజయాన్ని మనకోసం గౌరవంగా చూస్తూ, తగిన ప్రతిపాదనలు చర్చిస్తోంది.

# మాధవ్ సైలెంట్ వార్.. నేతలకు గీతోపదేశం.. !



బీజేపీ ఏపీ చీఫ్ పీవీఎన్ మాధవ్.. సైలెంట్ వార్ ప్రారంభించారా? .. గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు.. పార్టీని విస్తృత పరిచే ప్రణాళికలను ఆయన అమలు చేయాలని భావిస్తున్నారా? అంటే.. ఔననే సమాధానమే వినిపిస్తోంది. తాజాగా ఆయన చెబుతున్న మాటలను బట్టి.. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని నిర్ణయించారు. ఇప్పటి వరకు .. పార్టీ నగరాలకు.. కొన్ని మండలాలకు మాత్రమే పరిమితమైంది.ఈ విషయంలో ఎలాంటి సందేహం లేదు. కానీ, ఇప్పుడు గ్రామీణ, మండల స్థాయిలోనూ పార్టీని పుంజుకునేలా చేయాలన్నది మాధవ్ నిర్ణయం. తాజాగా ఆయన ఇదే విషయాన్ని పార్టీ నాయకులకు దిశానిర్దేశం ఖచేశారు. "వచ్చే ఎన్నికల నాటికి పరిణామాలు ఎలాగైనా మారొచ్చు. మన కాళ్లపై మనం నిలబడాలి. అప్పటి వరకు ఎవరికి వారు పోరాటం చేయాల్సిందే. గ్రామీణ స్థాయిలో పార్టీని పుంజుకునేలా చేయాలి. ఈ విషయంలో అందరూ ఒక లక్ష్యం పెట్టుకుని పనిచే యాలి." అని నేతలకు గీతోపదేశం చేశారు. తద్వారా పార్టీ ఒంటరిగా అయినా గెలిచే సామర్థ్యం ఉంటుందని ఆయన భావన. ఏ పార్టీ అయినా.. ఒంటరిగానే బలం పెంచుకునేందుకు ప్రయత్నిస్తుంది. కానీ, బీజేపీ విషయంలో ఆది నుంచి కూడా.. టీడీపీపై ఆధారపడుతున్న పరిస్థితి ఉంది. కానీ, ఇప్పుడు మార్పు దిశగా అడుగులు వేస్తు న్నారు. వేయాలని కూడా నిర్ణయించుకున్నారు. దీనికి ప్రధాన కారణం.. క్షేత్రస్థాయిలో కూటమి నేతల మధ్య సఖ్యత లేదన్న వాదన. ఇది వాస్తవమే. కానీ, దీనికి ఒక్క బీజేపీ మాత్రమే అతీతంగా ఉందా? అంటే... అది కూడా లేదు. బీజేపీ నేతలు గెలిచిన చోట కూడా.. వివాదాలు జరుగుతున్నాయి.

బీజేపీ ఎంపీలు ఉన్న నియోజకవర్గాల్లోనూ ఏకఛత్రాధి పత్యంగా రాజకీయాలు సాగుతున్నాయి. ఈ విషయాన్ని ముందుగా పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉంది. అలా కాకుండా.. ఇతర పార్టీలపై నెపం నెట్టి.. తా ము మాత్రమే పవిత్రంగా ఉన్నామని చెప్పుకొనే ప్రయత్నం సరికాదు. ఇక, గ్రామ స్థాయిలో పార్టీ పుంజుకు నే విషయం కూడా అంత ఈజీ కాదు. మాధవ్ చెబుతున్నట్టు గ్రామీణ ప్రాంతాల్లో పుంజుకునేందుకు ముందు స్థానికంగా సభ్యత్వాలే లేవు. అనేక చోట్ల పార్టీ పేరు కూడా వినిపించడం లేదు. అందుకే.. గత చీఫ్‌లు మౌనంగా ఉన్నారు. కానీ, ఇప్పుడు మాధవ్ మాత్రం గీతోపదేశం బాగానే చేశారు. మరి ఏమేరకు పుంజుకుంటారో చూడాలి.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

# పవన్ పార్టీ ఎదగడానికి ఎంతదూరం?

ఆంధ్రప్రదేశ్ లో జనసేన పార్టీ కేవలం ఒక ప్రాంతానికి మాత్రమే పరిమితమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. 2024 ఎన్నికల పరిస్థితులు వేరు. 2029లో జరగబోయే పరిస్థితులు వేరుగా ఉంటాయి. ఎందుకంటే 2024కు ముందు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎన్నడూ అధికారంలో ఉండలేదు. అదే సమయంలో ఆయనపై జనంలో కూడా బాగా హోప్స్ ఉన్నాయి. పవన్ కళ్యాణ్ నీతి మంతుడు. నిజాయితీ పరుడు. రాజకీయాల్లో అవినీతి చేసి డబ్బులు సంపాదించాల్సిన అవసరం లేదు. ఇప్పటికీ అదే నిజం. ఎందుకంటే ఆయన సినిమాల ద్వారానే తన ఆదాయాన్ని సంపాదించుకుంటారు. ఒక్క సినిమా చేస్తే చాలు పార్టీని ఏడాది పాటు నడపటానికి అవసరమైన డబ్బులు సమకూరుతాయి.

**ఇతర నేతలకు భిన్నంగా...**

అందులో పవన్ కళ్యాణ్ కు, రాజకీయ నేతలకు మధ్య చాలా తేడా ఉంది. ఏదో చేయాలని మాత్రమే రాజకీయాల్లోకి వచ్చారు. వారసత్వంగానో లేక రాజకీయాల్లో పదవులు సంపాదించుకుని సొమ్ములు మూటగట్టుకుందామన్న ధ్యాస కూడా లేదు. తాను ఫీలయితే సొంత డబ్బులు అయినా ఇచ్చి ఆ సమస్యకు పరిష్కారం చూపడంలో ఉప ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా ముందుంటారు. అటువంటి పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వంలో కీలకంగా మారారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా, పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా జోడీ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో పరుగులు పెట్టిస్తుందని ఆశించారు. అయితే అనేక కారణాలు ఆయన కాళ్లకు బ్రేకులు వేశాయనే చెప్పాలి.

**పధ్నాలుగు నెలల నుంచి...**

ఎందుకంటే గత పధ్నాలుగు నెలల నుంచి పవన్ కళ్యాణ్ తనకు బాధ్యత అప్పటించిన మంత్రిత్వ శాఖల్లో విజయం సాధించినప్పటికీ, ఉప ముఖ్యమంత్రిగా మాత్రం ఆశించిన రీతిలో పనితీరు లేదన్నది ప్రజాభిప్రాయంగా వినిపిస్తుంది. ఏ విషయంలోనూ కూటమి ప్రభుత్వంలో తీసుకుంటున్న నిర్ణయాలు తప్పని చెప్పే పనికి దూరంగా ఉంటుండటంతో కొంత పవన్ ఇమేజ్ రాజకీయంగా డ్యామేజీ అయిందనే చెప్పాలి. అయితే పవన్ కళ్యాణ్ అంటే నేటికీ అభిమానమున్న జిల్లాలు కొన్ని మాత్రమే మిగిలి ఉన్నాయి. అక్కడ కూడా 2024 ఎన్నికల కంటే ముందున్న పరిస్థితులకు భిన్నంగా మారాయి. అయినా రెండు జిల్లాల్లోనే నేటికీ పవన్ కళ్యాణ్ పార్టీ బలంగా ఉండటంతో మిగిలిన జిల్లాల్లో బలహీనంగా ఇప్పటికీ కొనసాగుతుండటంతో రానున్న ఎన్నికల నాటికి పవన్ రంగంలోకి దిగి మార్చకపోతే మరింత దిగజారే అవకాశాలున్నాయన్నది సుస్పష్టం.

# మొటిమంత బెంగ

**ముఖం మీద చిన్న మొటిమ కనిపిస్తే చాలు. గిల్లేంతవరకూ కొందరికి చేయి ఆగదు. గట్టిగా నలిపి పిండేసేంత వరకూ నిద్ర పట్టదు. నిజానికి మొటిమలు ఆరోగ్యానికేమీ హాని చేయవు. చాలావరకివి వాటంతటవే తగ్గుతాయి. మరీ ఎక్కువగా, పెద్దగా అయితే చూడటానికి కాస్త ఇబ్బంది కలిగిస్తాయంతే. కానీ కొందరు.. ముఖ్యంగా యుక్తవయసువారు చిన్న మొటిమ కనిపించినా పెద్ద సమస్యగా భావిస్తారు.**

**ఇది మొటిమల అవగాహన మాసం**

ముఖం మీద చిన్న మొటిమ కనిపిస్తే చాలు. గిల్లేంతవరకూ కొందరికి చేయి ఆగదు. గట్టిగా నలిపి పిండేసేంత వరకూ నిద్ర పట్టదు. నిజానికి మొటిమలు ఆరోగ్యానికేమీ హాని చేయవు. చాలావరకివి వాటంతటవే తగ్గుతాయి. మరీ ఎక్కువగా, పెద్దగా అయితే చూడటానికి కాస్త ఇబ్బంది కలిగిస్తాయంతే. కానీ కొందరు.. ముఖ్యంగా యుక్తవయసువారు చిన్న మొటిమ కనిపించినా పెద్ద సమస్యగా భావిస్తారు. తెగ ఆందోళన పడిపోతుంటారు. మనో వేదనకూ గురవుతుంటారు. మొటిమల మీద లెక్కలేనన్ని అపోహలూ రాజ్యమేలుతుండటం, సరైన అవగాహన లేకపోవటమే దీనికి కారణం.

అప్పటివరకూ నునుపుగా ఉన్న ముఖం మీద ఏంటీ మొటిమలు? ఒకట్రెండు కాస్తా చూస్తుండగానే సంఖ్య పెరుగుతూ వస్తోందేంటి? అందానికి, ఆకర్షణకు అత్యంత ప్రాధాన్యమిచ్చే యుక్తవయసువారిలో ఇలాంటి ఆలోచనలే ముసురుకుంటుంటాయి. ఇంతకీ ఇవి ఎలా పుట్టుకొస్తాయి? ఆశ్చర్యంగా అనిపించినా చర్మం నిగనిగలాడుతూ కనిపించటానికి తోడ్పడే చమురు గ్రంథులే మొటిమలకు కారణం! శరీరం మీద చర్మం అంతటా సన్నటి వెంట్రుకలు, వాటి కుదుళ్లుంటాయి. ప్రతి కుదురులో వెంట్రుక మొదలు (ఫాలికల్), చమురు గ్రంథులు (సెబేషియస్ గ్లాండ్స్) ఉంటాయి. గ్రంథుల నుంచి ఉత్పత్తయ్యే చమురు సన్నటి రంధ్రాల ద్వారా బయటకు వస్తుంది. ముఖం, ఛాతీ, వీపు, భుజాలు, చేతుల మీద ఈ గ్రంథులు పెద్ద సంఖ్యలో ఉంటాయి. ఇవి వాచి, ఉబ్బి.. గుల్లల మాదిరిగా పైకి పొడుచుకు రావటమే మొటిమలకు మూలం. కొందరిలో జన్యుపరంగా టెస్టోస్టిరాన్ వంటి లైంగిక హార్మోన్లు గ్రంథులను ప్రేరేపితం చేయటం వల్ల మరింతగా చమురు ఉత్పత్తి అవుతుంది. మరోవైపు చర్మ రంధ్రాల్లో ప్రొపిని బ్యాక్టీరియం ఆక్నిస్ అనే బ్యాక్టీరియా చమురును కొవ్వు ఆమ్లాలుగా విడగొడుతుంటుంది. ఈ ఆమ్లాలు వెంట్రుక కుదురును ప్రేరేపించే క్రమంలో కెరటిన్ పదార్థం ఎక్కువగా ఉత్పత్తి అయ్యి, చర్మ రంధ్రాలు మూసుకుపోవచ్చు. దీంతో అక్కడ ఉబ్బుగా, గుల్ల మాదిరిగా ఏర్పడి.. మొటిమ తలెత్తుతుంది. ఇది క్రమంగా పెద్దగా అవుతూ రావొచ్చు. కొన్నిసార్లు చర్మ రంధ్ర మార్గం పగిలి, వాపు మొదలవ్వచ్చు. ఫలితంగా అక్కడ ఎర్రబడి, మొటిమ పొక్కులా పొడుచుకొస్తుంది. లోపల చీము చేరటం, చితకటం, గుంతలు పడటం.. అన్నీ దీని పర్యవసానాలే.

**నాలుగు రకాలు**

సాధారణంగా మనం మొటిమలన్నింటినీ ఒకే గాటన కట్టేస్తుంటాం. కానీ తెలుపు లేదా నలుపు గుల్లలు (బ్లాక్‌హెడ్స్, వైట్‌హెడ్స్), చీము గుల్లలు (పశ్చులే), తిత్తులు (సిస్ట్స్).. ఇలా మొటిమలు రకరకాలుగా ఉంటాయి. తీవ్రతను బట్టి వీటిని నాలుగు రకాలుగా చెప్పుకోవచ్చు.

**గ్రేడ్ 1:** చాలా సన్నగా, చిన్నగా ఉండేవి (కొమెడోన్స్). వైట్‌హెడ్స్, బ్లాక్‌హెడ్స్ ఇలాంటివే.

**గ్రేడ్ 2:** బ్లాక్‌హెడ్స్ ఇన్‌ఫెక్షన్‌కు గురై, చీము పట్టడం (పశ్చు లర్).

**గ్రేడ్ 3:** గుల్లలు ఇన్‌ఫెక్షన్‌తో వాచి, గడ్డ మాదిరిగా అవటం (నాడ్యులర్).

**గ్రేడ్ 4:** గడ్డ మరీ పెద్దగా, లావుగా ఉబ్బటం (నాడ్యులోసిస్టిక్).

ఆడవారిలో ఎక్కువ

మగవారిలో కన్నా ఆడవారికి మొటిమలు ఎక్కువగా వచ్చే అవకాశముంది. ఎందుకంటే వీరిలో హార్మోన్ల వ్యత్యాసాలు ఎక్కువ. ఆడవారిలో అండాశయాల్లో నీటి తిత్తులు (పీసీఓఎడీ), నెలసరి సరిగా రాకపోవటం, థైరాయిడ్ పనితీరు దెబ్బతినటం, టెస్టోస్టిరాన్ హార్మోన్ మోతాదులు అస్తవ్యస్తం కావటం వంటివీ మొటిమలు ఎక్కువగా వచ్చేలా చేయొచ్చు.

ఏ వయసులోనైనా..

మొటిమలు యుక్తవయసులోనే వస్తుంటాయని, ఆ తర్వాత వాటంతటవే పోతాయని చాలామంది భావిస్తుంటారు. నిజానికి వీటికి ఒక వయసంటూ లేదు. శిశువుల దగ్గరి నుంచి వృద్ధుల వరకూ ఎవరికైనా రావొచ్చు. కానీ సగటున 10–25 ఏళ్ల వయసులో ఎక్కువగా చూస్తుంటాం. అలాగని అక్కడితోనే ఆగిపోతాయని కచ్చితంగా చెప్పలేం. కొందరికి 20ల్లో, 30ల్లో, 40ల్లోనూ రావొచ్చు. కొందరు మహిళలకు యుక్తవయసులో కొద్దిగానే మొటిమలు వచ్చినా పెద్దయ్యాక తీవ్రంగానూ వేధించొచ్చు.



**ముఖం మీదే కాదు..**

మొటిమలు చాలావరకూ.. 99% ముఖం మీదే వస్తుంటాయి. నుదురు, బుగ్గలు, ముక్కు మీద ఇవి కనిపిస్తుంటాయి. చమురు గ్రంథులు లేకపోవటం వల్ల పెదవులు, పెదవుల పైభాగంలో మాత్రం రావు. కొందరికి ముఖం మీదే కాదు.. ఛాతీ, వీపు, చేతుల మీద కూడా రావొచ్చు.

**గిల్లితే తగ్గవు**

మొటిమలను గిల్లి, నొక్కి పిండితే త్వరగా తగ్గుతాయని కొందరు అనుకుంటుంటారు. ఇది నిజం కాదు. గిల్లితే మొటిమలు మరింత స్పష్టంగా కనిపిస్తాయి. శాశ్వతంగా మచ్చలు పడొచ్చు. ఇన్‌ఫెక్షన్ మరింత లోతుకు చొచ్చుకెళ్లి ముఖం మీద గుంతలు పడే ప్రమాదముంది. ఒకసారి గుంత పడితే పూర్తిగా మామూలు స్థాయికి తీసుకొచ్చే చికిత్సలేవీ లేవు. కాకపోతే గుంతల లోతును తగ్గించి, అంతగా కనిపించకుండా చేయొచ్చు.

**గట్టిగా రుద్ది కడిగితే పోవు**

ముఖాన్ని గట్టిగా, రుద్ది కడిగితే మొటిమలు పోతాయనుకోవటం అపోహ. దీంతో మొటిమలు తగ్గటం అటుంచి, మరింత ఎక్కువవుతాయి. ఇన్‌ఫెక్షన్ లోపలికి వెళ్లిపోయి, గుంతలు పడే అవకాశముంది. గట్టిగా రుద్దటం కన్నా రోజుకు రెండు సార్లు మృదువగా తేలికైన, పరిమళం లేని క్లీన్సర్‌తో ముఖాన్ని కడుక్కోవటం మంచిది. వేలి చివర్లతో క్లీన్సర్‌ను ముఖానికి రాసుకోవాలి. అనంతరం గోరువెచ్చటి నీటితో కడుక్కోవాలి.

కొందరు చర్మం రంధ్రాలు విప్పారతాయనే భావనతో ఆవిరి స్నానాలు చేస్తుంటారు. కానీ వీటితో మొటిమలు మరింత ఎక్కువవుతాయి.

**ఆహారంతో పరోక్ష సంబంధం**

రాత్రిపూట జంక్‌ఫుడ్ తిన్నా.. ఎక్కువ కేలరీల ఆహారం తిన్నా మొటిమలు ఎక్కువగా పుట్టుకురావొచ్చు. ఎందుకంటే శరీరం వాడుకోకుండా మిగిలిన కేలరీలు ఒంట్లో కొవ్వుగా మారతాయి. వీటి నుంచి టెస్టోస్టిరాన్ వంటి లైంగిక హార్మోన్లు పుట్టుకొచ్చి మొటిమలను ప్రేరేపిస్తాయి. అందువల్ల సాయంత్రం ఆరు గంటల తర్వాత జంక్‌ఫుడ్, పెద్దమొత్తంలో పిండి పదార్థాలు.. పాల పదార్థాలు (పెరుగు మినహాయించి) తీసుకోవటం మానెయ్యాలి. స్వీట్లు, చాక్లెట్లు, కొవ్వు పదార్థాల వంటివి తగ్గించుకోవాలి.

ఆరోగ్యకరమైన ఆహారంతో మొటిమల తీవ్రతను తగ్గించుకోవచ్చు. ముఖ్యంగా విటమిన్ ఏతో కూడిన పాలు (పగటిపూట), క్యారెట్, క్యాబేజీ, చిలగడ దుంపలు.. ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు గల చేపలు, అక్రోట్లు.. జింక్‌తో కూడిన పదార్థాలు మొటిమలు ఉద్ధృతం కాకుండా కాపాడతాయి.

**పౌడర్ కారణం కాదు**

కొందరు ముఖానికి పౌడర్ రాసుకుంటే చర్మ రంధ్రాలు మూసుకుపోయి మొటిమలు వస్తాయని భావిస్తుంటారు. ఇది అపోహే. కాకపోతే గాఢమైన కెమికల్ పీల్స్‌తో చమురు గ్రంథులు ఇంకాస్త పెద్దగా అవ్వచ్చు. ఫలితంగా మొటిమలు ఉద్ధృతమవుతాయి. కొన్ని స్టెరాయిడ్ క్రీములతోనూ ఇవి ఎక్కువ కావొచ్చు. కాబట్టి కెమికల్ పీల్స్ వాడకపోవటం మంచిది. సన్‌స్క్రీన్, మాయిశ్చరైజర్లయినా సరే.. నాన్ కొమెడోజెనిక్ రకానికి చెందినవే ఉపయోగించాలి.

**ఒత్తిడికి దూరంగా**

మానసిక ఒత్తిడి, ఆందోళనలు మొటిమలకు కారణం కాకపోయినా అప్పటికే ఉన్నవి ఉద్ధృతమయ్యే అవకాశముంది. కాబట్టి మనసు ప్రశాంతంగా ఉంచుకోవాలి. ధ్యానం, ప్రాణాయామం చేయాలి.

**చికిత్స అవసరమా?**

మొటిమలు ఆరోగ్యానికేమీ హాని కలిగించవు. కానీ వీటితో గుంతలు పడితే జీవితాంతం అలాగే ఉంటాయి. కాబట్టి చికిత్స తీసుకోవటం మంచిది. కొత్తగా మొటిమలు వస్తున్నా పెద్దగా ఆందోళన అవసరం లేదు. కానీ ఉన్నవి తగ్గకపోతుంటే మాత్రం చికిత్స అవసరం. అలాగే చీము పట్టటం, గడ్డలు ఏర్పడటం, ముఖమంతా నల్లటి మచ్చల్లా మారుతున్నా తాత్సారం చేయరాదు. చికిత్స ఉద్దేశం– మొటిమలు ఉద్ధృతం కాకుండా చూడటం.. తీవ్ర స్థాయి నుంచి స్వల్ప స్థాయికి తీసుకురావటం. సాధారణంగా ఒక వయసు వచ్చేసరికి మొటిమలు నియంత్రణలోకి వస్తాయి. అప్పటివరకూ డాక్టర్ పర్యవేక్షణలో చికిత్స తీసుకుంటే గుంతలు, మచ్చలు పడకుండా చూసుకోవచ్చు.

**ఏంటీ చికిత్స**

మామూలు వైట్, బ్లాక్‌హెడ్స్‌కు రెటినాల్ క్రీములు మేలు. ఇవి గడ్డకట్టిన కెరటిన్ విడిపోయేలా, చర్మ రంధ్రాలు తెరచుకునేలా చేస్తాయి.

చీము పడితే డాక్సీసైక్లిన్, అజిత్రోమైసిన్ వంటి యాంటీబయాటిక్స్ ఇవ్వాల్సి ఉంటుంది.

మరీ తీవ్ర మొటిమలకు రెటినాయిడ్, విటమిన్ ఏ మాత్రలు ఉపయోగపడతాయి. ఇవి చమురు ఉత్పత్తిని తగ్గించి, రంధ్రాలు తిరిగి తెరచుకునేలా చేస్తాయి. అయితే వీటిని 21 నుంచి 25 ఏళ్ల మధ్య వయసువారికే ఇవ్వాల్సి ఉంటుంది. కానీ ఇప్పుడు డాక్టర్ సలహా తీసుకోకుండా తమకు తామే విటమిన్ ఏ మాత్రలను వేసుకోవటం ఎక్కువైంది. ఇది ప్రమాదకరం. యుక్తవయసులో ఇవి ఎదుగుదలను, చూపును దెబ్బతీయొచ్చు. సంతానం కోసం ప్రయత్నిస్తున్నవారు, గర్భిణులు, బాలింతలు వీటిని వాడటం మంచిది కాదు. కాబట్టి రక్త పరీక్ష చేయించుకొని, డాక్టర్ పర్యవేక్షణలోనే ఒక వయసు వచ్చేవరకూ వాడి, మానెయ్యాలి.

రెటినాల్ క్రీములు పడనివారికి శాల్సిలిక్ యాసిడ్ పీల్స్ మేలు చేస్తాయి.

మందులతో ఫలితం కనిపించవారికి, మందులు వాడటం కుదరనివారికి లేజర్ చికిత్సతో ఫలితం కనిపిస్తుంది. చికిత్సలతో రాత్రికి రాత్రే మొటిమలు తగ్గుతాయని అనుకోవద్దు. ఇవి పని చేయటానికి 4–8 వారాలు పడుతుంది.

**మచ్చలు, గుంతలు పడితే?**

మొటిమలతో మచ్చలు, గుంతలు పడితే చర్మం రకం, వయసు, జీవనశైలి, మచ్చల రకాన్ని బట్టి డెర్మారోలర్, కెమికల్ పీల్, మైక్రోనీడ్లింగ్ రేడియో ఫ్రీక్వెన్సీ, ఫ్రాక్షనల్ సీవో2 లేజర్, ఎర్బియం యాగ్ లేజర్.. వీటిల్లో ఏదో ఒకదాంతో చికిత్స చేయొచ్చు. లేజర్లు చర్మం కిందుండే కొలాజెన్‌ను దెబ్బతీస్తాయి. తర్వాత అక్కడ కొత్త కొలాజెన్ ఏర్పడుతుంది. ఈ క్రమంలో మచ్చలు, గుంతలు తగ్గుతాయి. అయితే గుంతలు పూర్తిగా పోవని గుర్తించాలి. 60–70% మాత్రమే పూడతాయి. గుంతలు ముఖానికి ఇబ్బంది కలిగించటం లేదని అనుకునేంతవరకూ చికిత్స తీసుకోవచ్చు.

# సైలెంట్‌గా ప్రాజెక్ట్‌ను పక్కన పెట్టిన స్టార్ హీరో



భజరంగి భాయిజాన్, టైగర్ ఫ్రాంఛైజీలో తొలి రెండు సినిమాలు సల్మాన్ ఖాన్ కెరీర్ కి గొప్ప విజయాలుగా నిలిచాయి. టైగర్ 3 ఆశించినంత విజయం సాధించలేదు. భారీ సినిమాలు ఫ్లాపులవ్వడంతో సల్మాన్ ఖాన్ తీవ్ర నిరాశలో ఉన్నాడు. ఇప్పుడు కంబ్యాక్ కోసం అతడు ఒక దేశభక్తి సినిమాని ప్లాన్ చేసాడు. ఇది ఇండియా-చైనా బార్డర్ నేపథ్యంలోని సినిమా. గల్వాన్ లోయలో భారత సైనికులు, చైనా సైనికుల మధ్య సాగిన భయానకమైన బాహాబాహీ ముష్టి యుద్ధం నేపథ్యంలో ఆద్యంతం రక్తి కట్టించే స్క్రిప్టును సిద్ధం చేసారు.అయితే ఈ సినిమా చిత్రీకరణ రకరకాల కారణాలతో ఆలస్యమవుతూనే ఉంది. కానీ ఇప్పుడు ఈ సినిమా పూర్తిగా ఆగిపోయిందని తెలుస్తోంది. ప్రముఖ విమర్శకుడు కేఆర్కే తాజా కథనంలో ఊహించని కొన్ని కారణాలను చెప్పుకొచ్చాడు. ఈ సినిమా బడ్జెట్ల కారణంగా లేదా నటీనటుల సమస్యతో ఆగిపోలేదని, ఈ కథ భారత రక్షణ శాఖ ఆమోదం పొందాల్సి ఉండగా, అది లభించలేదని కేఆర్కే చెప్పారు. మొదట ఈ సినిమా తీయడానికి రక్షణ మంత్రిత్వ శాఖ అంగీకరించింది. కానీ ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. అమెరికాలో ట్రంప్ సుంకాల నేపథ్యంలో భారతదేశం ఇప్పుడు పొరుగు దేశమైన చైనాతో దౌత్య పరమైన సత్సంబంధాలు కొనసాగించాలను కుంటోంది. వ్యాపార వాణిజ్యాల పరంగా ఇప్పుడు ఇరు దేశాలు స్నేహ సంబంధాలను పెంచుకోవాలనుకుం టున్నాయి. ఇలాంటి సమయంలో గల్వాన్ లోయ వివాదంపై సినిమా తీస్తే అది సంబంధాలను దెబ్బ తీస్తుంది. అందువల్ల రక్షణ శాఖ దీనికి అనుమతులు ఇవ్వలేదని కేఆర్కే తన కథనంలో పేర్కొన్నారు.సల్మాన్ ఖాన్‌కి ఇది మంచి దేశభక్తి సినిమా అవుతుంది. కానీ ప్రస్తుతం పరిస్థితులు అనుకూలంగా లేవు. ఈ సమయంలో ఇలాంటి సినిమాని తెరకెక్కించినా కానీ రిలీజ్ కి ఇబ్బందులు తలెత్తవచ్చు. అందుకే సల్మాన్ సైలెంట్ గా ఈ ప్రాజెక్టును పక్కన పెట్టడం మంచి నిర్ణయం అవుతుందని కేఆర్కే విశ్లేషించాడు.



## నికితా దత్తా తన లేటెస్ట్ రెడ్ గౌన్‌తో క్లాసిక్ స్టైల్‌ని ఛేదించింది

# టాలీవుడ్ అనే జిల్లాకు చిరంజీవి కలెక్టర్?



దర్శకరత్న డా.దాసరి నారాయణరావు ఇండస్ట్రీకి పెద్ద దిక్కుగా సమస్యల్ని పరిష్కరించేవారు. ఇండస్ట్రీలో ఆయన గంభీరమైన స్వరానికి, ఛరిష్మాకు భయపడేవారు. ఆయన దివంగతులు అయ్యాక ఆ స్థానాన్ని భర్తీ చేసే మరొక స్టార్ లేకపోవడం ఆశ్చర్యపరుస్తోంది. ధాతృత్వంలో పేరున్న మెగాస్టార్ చిరంజీవి అన్నివేళలా ఆ స్థానానికి అర్హుడు అని అందరూ నమ్ముతున్నారు. పరిశ్రమలో ఏ సమస్య వచ్చినా ముందుగా చిరంజీవిని కలుస్తున్నారు. ఇటీవల కార్మికులతో నిర్మాతల సమస్యను పరిష్కరించేందుకు మెగాస్టార్ చిరంజీవి స్వయంగా పూనుకున్నారు. చాలా మంతనాల తర్వాత సీఎం రేవంత్ రెడ్డి చొరవతో ఇది పరిష్కారమయ్యేందుకు ఆయన సహకరించారని కథనాలొచ్చాయి.

అయితే ఇండస్ట్రీకి ఇది ఒక్కటే సమస్య కాదు. ఇక్కడితో అయిపోలేదు! ముందుంది ముసళ్ల పండగ!! అందుకే ఈ సమయంలో మెగాస్టార్ ముందున్న విద్యుక్త ధర్మం గురించి తెలుగు మీడియాలో విస్తృతంగా చర్చ సాగుతోంది. ఆయన లాంటి ఛరిష్మా, సేవాగుణం ఉన్న వ్యక్తి కచ్చితంగా ఇండస్ట్రీ సమస్యలను పరిష్కరించగలరని నమ్ముతున్నారు. క్రైసిస్ సమయాల్లో విస్తృతంగా ఆర్థిక విరాళాలు అందించి, నిత్యావసరాలు అందించి లేదా ఆస్పత్రి బెడ్ ల కోసం సహకరించిన చిరంజీవి కేవలం ఈ తరహా సేవ చేస్తే సరిపోదు. ఆయన పెద్దరికం నెరపాల్సిన సమయం ఆసన్నమైంది. దాసరిలా ఆయన గంభీరంగా అన్ని విషయాల్లో చొరవ తీసుకోవాల్సిన సమయం వచ్చిందని అందరూ నమ్ముతున్నారు.ఇప్పుడున్న పోటీ ప్రపంచంలో వారానికి నాలుగైదు సినిమాలు రిలీజ్‌కి వస్తుంటే, థియేటర్ల కోసం ఘర్షణలు సహజం. అలాంటి సమయంలో ఇరువురు నిర్మాతల నడుమ ఆయన మధ్యవర్తిత్వం చాలా ఉపకరిస్తుంది. స్నేహపూర్వకంగా సమస్యను పరిష్కరించే విల్ పవర్ ఆయనకు ఉంది. అదే సమయంలో సినిమాలు నష్టపోయినప్పుడు పంపిణీవర్గాలు, బయ్యర్లు నష్టపోకుండా నిర్మాతలతో మధ్యవర్తిత్వంతో పరిష్కారం చూపగలగాలి. సమన్యాయం చేసేందుకు ఆయన జడ్జిగా మారాలి. పెద్ద సినిమాల రిలీజ్ ల సమయంలో టికెట్ ధరల పెంపు పెద్ద సమస్య. ప్రభుత్వాలు మారినప్పుడు ఒక్కోసారి సమస్యలు ఒక్కోలా ఉత్పన్నమవుతున్నాయి. అలాంటివి రాకుండా చిరు ముందు చూపుతో పరిశ్రమను ప్రభుత్వంతో సమన్వయం చేయాలి. ఒక రకంగా సినీపరిశ్రమను ఒక జిల్లాగా పరిగణిస్తే, దీని కోసం పని చేసే - జిల్లా కలెక్టర్ - కం మెజిస్ట్రేట్ గా మారాలి.

ప్రభుత్వాల నుంచి పరిశ్రమ అభివృద్ధికి అవసరమయ్యే జీవోలను విడుదలయ్యేలా చిరంజీవి కృషి చేయాలి. పరిశ్రమ విషయంలో ముందు చూపు చూడాలి. ఏపీకి ఉపముఖ్యమంత్రి హోదాలో ఉన్న తన సోదరుడు పవన్ కళ్యాణ్ వయా చాలా సమస్యల్ని పరిష్కరించేందుకు చొరవ చూపాలి.

**ఏపీ టాలీవుడ్ అభివృద్ధి కోసం..!**

ఆంధ్రప్రదేశ్ లో కొత్త సినీపరిశ్రమ ఏర్పాటుకు సమయమాసన్నమైంది. ఒక కొత్త పరిశ్రమను పాదుకొల్పేందుకు కూడా చిరంజీవి కృషి చేయాల్సి ఉంటుంది. మరో మూడు నెలల్లో ఏపీ - టాలీవుడ్ విషయమై మాట్లాడేందుకు సీఎన్‌బి- పవన్ కల్యాణ్ సహా ఏపీఎఫ్‌డిసి కృషి చేయనుందని ఇటీవల కథనాలొచ్చాయి. ఈ చర్చా సమావేశాలకు చిరంజీవి విధిగా హాజరై పరిశ్రమ తరపున తన బాణిని వినిపించాలి. ఇలాంటి క్లిష్ట సందర్భాల్లో పరిశ్రమను ఏకతాటిపైకి తేవడం ఆయన బాధ్యత. బీచ్ సొగసుల విశాఖ నగరంలో కొత్త టాలీవుడ్ నెలకొల్పే అవకాశాలపై చిరంజీవి చాలా సార్లు బహిరంగ ప్రకటనలు చేసారు. ఈసారి ప్రభుత్వంతో చర్చల్లో దీనిపై ఒక క్లారిటీని ఇవ్వాల్సి ఉంటుంది.డబ్బు వస్తేనే, లాభం ఉంటేనే పరిశ్రమకు పెద్ద దిక్కు! అనుకునే స్థాయి చిరంజీవిది కాదు. ఆయన అన్నిటికీ అతీతంగా ఉన్నారు. తనకు తానుగా %-%టాలీవుడ్ పెద్ద దిక్కు%-% అనే ట్యాగ్‌ని మోయరు. సినీపెద్దగా తనకు తానుగా మారరు. పరిశ్రమకు ఫలానా కష్టం వచ్చింది.. వచ్చి ఆదుకోండి! అని అడిగితేనే వస్తాను అని చెప్పారు. ఎందుకంటే ఇండస్ట్రీలో దేనికీ సహకరించని వారు.. మిడిమిడి జ్ఞానులు ఆయనను వ్యతిరేకించే ప్రబుద్ధుల్లో ఉన్నారు! కారణం ఏదైనా కానీ ఇప్పుడు దాసరి నారాయణరావు లేని లోటును పూడ్చేందుకు ఎవరో ఒకరు రావాలి. అది చిరంజీవి అయితే బావుంటుందని అందరూ కోరుకుంటున్నారు. చిరు ఇకపై సాహసానికి సిద్ధంగా ఉండాలి. దాసరి లాగా గంభీరమైన, గద్గద స్వరంతో ప్రత్యర్థులను సౌండ్ లేకుండా చేయగలగడం ఒక ప్రత్యేకమైన కళ. అలాంటి కళలో చిరు రాటు దేలాలి. సౌమ్యుడిగా, మంచి వాడిగానే ఉంటే సరిపోదు. సందర్భం వస్తే రప్ఫాడించాలి...!



## మిస్ యూనివర్స్ ఇండియాలో రిద్ధి కుమార్ దే 1 లుక్

## డింపుల్ యాదవ్‌పై క్రష్.. వివాదంపై స్పందించిన బాలీవుడ్ నటి స్వర భాస్కర్



సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ డింపుల్ యాదవ్‌పై తాను చేసిన వ్యాఖ్యల విషయమై సోషల్ మీడియాలో వస్తున్న ట్రోలింగ్‌పై బాలీవుడ్ నటి స్వర భాస్కర్ ఘాటుగా స్పందించారు. తనను విమర్శించడం మాని, దేశంలో ఉన్న తీవ్రమైన సమస్యలపై దృష్టి పెట్టాలని ఆమె హితవు పలికారు.వివరాల్లోకి వెళితే... ఇటీవల ఓ ఇంటర్వ్యూలో స్వర భాస్కర్‌కు ఒక ఆసక్తికర ప్రశ్న ఎదురైంది. 'అమ్మాయిలలో మీ క్రష్ ఎవరు?' అని అడగ్గా, ఆమె ఏమాత్రం సంకోచించకుండా సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ, అఖిలేష్ యాదవ్ భార్య డింపుల్ యాదవ్ పేరు చెప్పారు. దీంతో ఈ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.ఈ వ్యాఖ్యల అనంతరం పలువురు నెటిజన్లు స్వర భాస్కర్‌ను లక్ష్యంగా చేసుకుని ట్రోలింగ్ మొదలుపెట్టారు. దీనిపై స్పందించిన స్వర, తాను డింపుల్ యాదవ్ అందాన్ని, హుందాతనాన్ని మాత్రమే ప్రశంసించానని స్పష్టం చేశారు. ఒక రాజకీయవేత్తగా, రాజకీయ నాయకుడి భార్యగా ఆమె వ్యవహరించే తీరు ఎంతో హుందాగా ఉంటుందని, ఆమె నుంచి నేర్చుకోవాల్సింది చాలా ఉందని తాను ఇంటర్వ్యూలో పేర్కొన్నట్లు తెలిపారు.అంతటితో ఆగకుండా, తన వ్యాఖ్యల్లో తప్పులు వెతకడానికి సమయం వృథా చేసే బదులు దేశంలో జరుగుతున్న 'ఓట్ల చోరీ' వంటి తీవ్రమైన సమస్యలపై దృష్టి సారించాలని ట్రోలర్లకు ఆమె గట్టిగా సూచించారు. అనవసర విషయాలపై కాకుండా, ప్రజా ప్రాముఖ్యత ఉన్న అంశాలపై చర్చ జరగాలని ఆమె అభిప్రాయపడ్డారు. ఇదే ఇంటర్వ్యూలో మనుషులంతా సహజంగా బైసెక్సువల్స్ (ద్విలింగ సంపర్కులు) అని, అందుకే వారికి అబ్బాయిలతో పాటు అమ్మాయిలపైనా ఇష్టం ఉంటుందని స్వర వ్యాఖ్యానించడం గమనార్హం.